## జిల్లాలోని 31 పాఠశాలల్లో వేసవి శిబిరాలు: డిఇఓ

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మే 1, ప్రభాతవార్త:**
మేడ్చల్ జిల్లాలోని 31 పాఠశాలల్లో ఈనెల 15వ తేదీవరకు వేసవిశిబిరాలు ఉదయం 8గంటలనుంచి మధ్యాహ్నం 12గంటల వరకు నిర్వహించటం జరుగుతుందని మేడ్చల్జిల్లా డిఇఓ విజయకుమారి పేర్కొన్నారు. ఈవేసవిశిబిరాలలో పిల్లలకు యోగా, ఆటలు, ఆంగ్లంలో కమ్యూనికేషన్ స్కిల్స్, మ్యూజిక్, డ్రాయింగ్, పెయింటింగ్ వంటివాటిపై శిక్షణకోసం వేసవి శిక్షణాశిబిరాలు నిర్వహించటం జరుగుతుందన్నారు. ఒక్కోపాఠశాలలో 100మంది విద్యార్థుల వరకు చేర్చుకోవటం జరుగుతుందని తెలిపారు. జిపిహెచ్ఎస్, పిఎంఎస్హెచ్ఆర్ఐ జడ్పిహెచ్ఎస్ స్కూల్స్ కౌవుకూరు, అల్వాల్, ప్రగతి నగర్, నిజాంపేట్, బాబుగూడ, బాలానగర్, కొంపల్లి, దుండిగల్, కొర్రెముల్, ఘట్కేసర్, బాలాజీనగర్, కుషాయిగూడ, జవహర్నగర్, నాగారం, ఎల్లమ్మబండ, మూసాపేట్, మౌలాలి, మల్కాజ్గిరి, పూడురు, మేడ్చల్, పీర్జాదిగూడ, మేడిపల్లి, బోడుప్పల్, కొల్తూర్, లక్ష్మాపూర్, నెహ్రూనగర్, జీడిమెట్ల, శామీర్పేట, తూంకుంట, మల్లాపూర్, ఉప్పల్ హైస్కూల్స్ లో వేసవిశిబిరాలు నిర్వహించటం జరుగుతుందన్నారు.



# రంగారెడ్డి । వికారాబాద్ । మేడ్చల్
# వార్త

## మాగ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పించండి

**దౌల్తాబాద్, మే 1, ప్రభాతవార్త:**
దౌల్తాబాద్ మండలంలోని దేశాయ్పల్లి గ్రామ పంచాయితీ పరిధిలోని బదిగోనిబాయి గ్రామానికి రోడ్డు సౌకర్యంలేకపోవడంతో విద్యకు, ఉపాధికి, అత్యవసరవైద్యం వంటి కనీసవసతులకు నోచుకోలేక జీవనం సాగిస్తున్నామని గ్రామస్థులు ఆవేదన వ్యక్తంచేశారు. ప్రమాదాలు సంభవించినప్పుడు అంబులెన్స్ రావాలంటే కిలోమీటర్ దూరంలో ఉన్న గేట్దగ్గర నిలబెట్టి అక్కడివరకు మోసుకెళ్లే దుర్భర పరిస్థితి నెలకొందన్నారు. తమబాధలు కళ్లారాచూస్తున్న నాయకులకు చలనంలేకపోవడం బాధాకరమని, ఎంతో భవిష్యత్తు ఉన్న తమపిల్లల చదువులను దృష్టిలో ఉంచుకొని అయినా తమగ్రామానికి సిఎం రేవంత్ రెడ్డి చొరవతీసుకొని రోడ్డుసౌకర్యం కల్పించాలని గ్రామయువకులు బదిగ కృష్ణ, శారద, సాయమ్మ, లలిత, వెంకటమ్మ, లావణ్య, మోనిక, స్వాతి, చంద్రప్ప, ఆశప్ప, గ్రామప్రజలు వేడుకుంటున్నారు.

## కార్మికుల శ్రేయస్సు, సంక్షేమానికే ప్రభుత్వ ప్రాధాన్యం
**-సిఎం రేవంత్రెడ్డి**
**-మేడే వేడుకల్లో పాల్గొన్న షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**



సిఎంతో కలిసి మేడే వేడుకల్లో పాల్గొన్న షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**షాద్నగర్, మే 1, ప్రభాతవార్త:**
రవీంద్రభారతిలో నిర్వహించిన మేడే కార్యక్రమంలో సిఎం రేవంత్రెడ్డి పాల్గొన్నారు. కార్మికుల శ్రేయస్సు, సంక్షేమానికి తెలంగాణరాష్ట్రప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తుందని సిఎం అన్నారు. మేడే సందర్భంగా కార్మికులకు సిఎం శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలో కార్మికుల కోసం చేస్తున్న పనులు ముఖ్యమంత్రి వివరించారు. ప్రజాప్రభుత్వ పాలనలో అంతర్జాతీయ కార్మిక దినోత్సవ స్ఫూర్తి అన్నిరంగాలకు విస్తరిస్తోందని అన్నారు. సింగరేణికార్మికులకు, దసరా, దీపావళి పండగలకు ముందే బోనస్ చెల్లిస్తున్నట్లు వివరించారు. గల్ఫ్దేశాల్లో పనిచేసే తెలంగాణ కార్మికుల సంక్షేమానికి ప్రవాసీ ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. కార్మికులెవరైనా ఆయాదేశాల్లో ఏ కారణంతో మరణించినా వారి కుటుంబసభ్యులకు రూ.5 లక్షల ఆర్థికసాయం అందిస్తున్నారని సిఎం రేవంత్రెడ్డి వివరించారు.

## శంషాబాద్లో అక్రమ నిర్మాణం కూల్చివేత
**-బందోబస్తు మధ్య కూల్చివేతలు చేపట్టిన మున్సిపల్ అధికారులు**


అక్రమంగా నిర్మిస్తున్న భవనం

**శంషాబాద్, మే 1, ప్రభాతవార్త:**
శంషాబాద్ పట్టణంలోని సిద్ధాంతి బస్తీలో నిర్మించిన అక్రమకట్టడాన్ని మున్సిపల్ అధికారులు గురువారం కూల్చివేశారు. నిబంధనలకు విరుద్ధంగా చేపట్టిన బహుళ అంతస్తుల నిర్మాణాన్ని అధికారులు కూల్చివేశారు. మునిసిపల్ కమిషనర్ సుమన్రావు, టౌన్ప్లానింగ్ అధికారి మనోహర్ ఆధ్వర్యంలో మున్సిపల్ సిబ్బంది కూల్చివేతలు చేపట్టారు. సిద్ధాంతి సమీపంలో ఉన్న హోటల్ పక్కన నిర్మించిన బహుళ అంతస్తుల నిర్మాణంపై ఫిర్యాదులు రావడంతో నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన అదనపు అంతస్తులను తొలగించినట్లు అధికారులు తెలిపారు. 5కూల్చివేత యంత్రాలతో గోడలను. స్లాబులను కూల్చివేశారు. చాలాకాలం తర్వాత శంషాబాద్లో కూల్చివేతలు చేపట్టడంతో అక్రమ నిర్మాణదారుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా ఎవరు నిర్మాణాలు చేపట్టినా సహించేదిలేదని సుమన్రావు, మనోహర్ హెచ్చరించారు.

## మిషన్ భగీరథ పనులు పరిశీలించిన క్వాలిటీ కంట్రోల్ ఏఈఈ


పనులనాణ్యతను పరిశీలిస్తున్న ఏఈఈ జయలక్ష్మి

**దుద్యాల్, మే 1, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని నాణ్యనాయక్ తండాలో జరుగుతున్న మిషన్ భగీరథ పనులు క్వాలిటీ కంట్రోల్ ఏఈఈ జయలక్ష్మి గురువారం పరిశీలించారు. రూ.6 లక్షల 20వేల కడా ప్రత్యేక నిధులతో తండాలో మిషన్ భగీరథ ఇంటింటి నల్లాపనులు చేపట్టారు. మిషన్ భగీరథ పనులు అధికారులు పరిశీలించారు. ఇంటింటికీ ఇచ్చిన నల్లాకలెక్షన్కు నీటి సరఫరా అందుతుందా లేదా అని పరిశీలించి ప్రజలను అడిగితెలుసుకున్నారు. ప నుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించినందుకు కాంట్రాక్టర్ను ఆమె ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ కొడంగల్ ఏఈ శ్రీకాంత్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు రవి నాయక్, రాహుల్ తదితరులు ఉన్నారు.

## కార్మికుల జీతాలు ఎందుకు పెరగటం లేదు?
**-ఏఐటియుసి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బి.దత్తునాయక్**


బైక్ర్యాలీ నిర్వహిస్తున్న ఏఐటియుసి నాయకులు, కార్మికులు

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదరాబాద్, మే 1, ప్రభాతవార్త:**
బంగారం పెరిగినట్లు కార్మికుల జీతాలు ఎందుకు పెరగటం లేదని ఏఐటియుసి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బి.దత్తునాయక్ అన్నారు. ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్(ఏఐటియుసి) తుక్కుగూడ హార్డ్వేర్ పార్క్, ఫ్యాబ్సిటీ, ఐడియల్ మంకల్, రంగనాయకుల కాలనీ మహేశ్వరం నియోజకవర్గం కేంద్రంలలో ఘనంగా మేడే సందర్భంగా ఘనంగా 12జెండాలు ఎగరవేసి, కార్మికులకు, ప్రజలకు అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఏఐటియుసి మండల కార్యదర్శి కె.రాజు అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏఐటియుసి రాష్ట్రకౌన్సిల్సభ్యులు బి.దత్తునాయక్ మాట్లాడుతూ, శ్రామికుల హక్కుల కోసం అంతర్జాతీయంగా మేడే సందర్భంగా పోరాటాలను, త్యాగాలను స్మరిస్తూ కార్మికుల హక్కులకై రాజీలేని పోరాటాలు నిర్వహించేందుకు మరింత సన్నద్ధం అయ్యేందుకు చైతన్యం కావాలని పిలుపునిచ్చారు. అంతకుముందు వందమందితో బైక్ర్యాలీ నిర్వహించి మేడేను జయప్రదం చేశారు. ఈకార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా కార్యవర్గ సభ్యులు కె.రాజు, పి.దేవేంద్రగౌడ్, ఎన్.యాదగిరి, బ్రహ్మచారి, చంద్రశేఖర్, శ్రీరాం, భాస్కర్, రామకృష్ణ, బిక్షపతి, బంగారయ్య తదితరులు పాల్గొన్నారు.

## జూన్ 3వ తేదీ నుంచి 13వరకు టెన్త్ అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలు: డిఇఓ
**-రీకౌంటింగ్, రీవెరిఫికేషన్కు ఎదురు చూడకుండా అడ్వాన్స్డ్ పరీక్షలకు సిద్ధంకండి**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మే 1, ప్రభాతవార్త:**
జూన్ 3వ తేదీ నుంచి 13వ తేదీ వరకు పదవతరగతి అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలు ప్రతి రోజు ఉదయం 9.30గంటల నుంచి 12.30గంటల వరకు నిర్వహిస్తున్నందున ఫెయిల్ అయిన విద్యార్థులు రీకౌంటింగ్, రీవెరిఫికేషన్ల కోసం ఎదురుచూడకుండా జూన్లో జరిగే అడ్వాన్స్డ్ పరీక్షలకు సిద్ధంకావాలని మేడ్చల్ జిల్లా విద్యాశాఖ అధికారి విజయకుమారి సూచించారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని చేజార్చుకోవద్దని ఆమె సూచించారు. అడ్వాన్స్డ్ పరీక్షలకోసం ఫీజు గడువు ఈనెల 16వ తేదీ అని సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ఫీజు చెల్లించాలని సూచించారు. ఈ పరీక్షాఫలితాలలో సబ్జెక్టులు ఫెయిల్ అయిన వారు సబ్జెక్టుకు 500రూపాయల చొప్పున రీకౌంటింగ్ కోసం ఈనెల 15వ తేదీలోపు చెల్లించుకోవాల్సి ఉంటుందని విద్యాశాఖ అధికారి విజయకుమారి తెలిపారు.

# గ్రామాల్లో నీటి సమస్య లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలి
**-వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**



సమీక్షాసమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ప్రతీక్జైన్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మే 1, ప్రభాతవార్త:**
గ్రామాల్లో నీటి సరఫరాకు ఇబ్బందులు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్జైన్ అధికారులను ఆదేశించారు. గురువారం త్రాగు నీరు, ఇందిరమ్మ ఇళ్లు, ఉపాధి హామీ పనులు, రాజీవ్ యువవికాస్, ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల్లో మౌలిక సదుపాయాలు, పింఛన్లు తదితర సమస్యలపై ఎంపిడిఓ, ఎంపిఓ, ఎపిఓలతో జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్మాట్లాడుతూ, జిల్లాలో త్రాగు నీటిసమస్య తలెత్తకుండా ముందుజాగ్రత్తగా నిధులు మంజూరుచేయడం జరిగిందన్నారు. ప్రజలకు నీటిసమస్య తలెత్తకుండా స్థానికవనరులు సద్వినియోగంచేసుకోవాలని కలెక్టర్తెలిపారు. నీటి సరఫరాకు సంబంధించి బోర్లు, పైపులైన్ల మరమ్మతు పనులు చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అర్హులైన పేదకుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయ్యేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పారదర్శకంగా ఉండాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల కమిటీల ద్వారా వచ్చిన జాబితాలు ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో లక్ష్యాలకు అనుగుణంగా రాజీవ్ యువవికాసం లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పారదర్శకంగాచేపట్టాలని కలెక్టర్ సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఏవైనా బ్యాంకర్ల సమస్య తలెత్తినట్లయితే అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), డిఆర్డిఓ దృష్టికి తీసుకొచ్చి సమస్య పరిష్కారం చేసుకోవాలని ఎంపిడిఓలకు సూచించారు. ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలలో మరమ్మతులు వారంరోజుల్లోగా పూర్తిచేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఆరోగ్య ఉపకేంద్రాల్లో నీటిసరఫరా, విద్యుత్పనులు చేపట్టాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. భూగర్భ జలాలను పెంపొందించేందుకు ఉపాధిహామీపథకంకింద చెక్ డ్యాములు, ఫామ్పాండ్స్, ఇంకుడుగుంతల నిర్మాణాలకు కార్యాచరణతో ముందుకు వెళ్లాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మహిళాశక్తి పెట్రోల్బంకుల ఏర్పాటుకు స్థలాలు నిర్దేశించాలని కలెక్టర్ తెలిపారు. గ్రామ పంచాయతీలు, అంగన్వాడీకేంద్రాలు, పాఠశాలల్లో మరమ్మతుపనులు చేపట్టాలని అదేవిధంగా త్రాగునీరు, టాయిలెట్ల సదుపాయానికి చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్లో అదనపు కలెక్టర్ సుధీర్, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ హర్షచౌదరి, డిఆర్డిఓ శ్రీనివాస్, డిపిఓ జయసుధ, హౌసింగ్ ఇఇ కృష్ణయ్య, ఎస్సీ కార్పొరేషన్ ఇడి బాబుమోజెస్, డిబిసిడబ్ల్యూఓ ఉపేందర్, డిఎండబ్ల్యూఓ కమలాకర్రెడ్డి, ఇంచార్జ్ డిఎస్సీడిఓ సత్తార్, డిఎంహెచ్ఓ వెంకటరవణ, పంచాయతీరాజ్ ఇఇలు ఉమేష్, సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పారిశ్రామిక వాడ ఏర్పాటుకు భూ సర్వే..
**-పులిచెర్లకుంట తండాలో రైతుల భూముల సర్వే..**
**-పోలీసుల సమక్షంలో సర్వే నిర్వహిస్తున్న రెవెన్యూ అధికారులు..**
**-సర్వేను పర్యవేక్షించిన జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి..**


సర్వే వద్ద భారీగా మోహరించిన పోలీసు బలగాలు

**దుద్యాల్, మే 1, ప్రభాతవార్త:**
వికారాబాద్ జిల్లా దుద్యాల మండల పరిధిలోని హకీంపేట్, లగచర్ల, పోలేపల్లి, రోటిబండ తండా, పులిచెర్లకుంట తండాలలో ప్రభుత్వం పారిశ్రామిక వాడు ఏర్పాటు చేస్తున్న విషయం తెలిసిందే. అందుకుగాను భూసేకరణ కొరకు గతంలో నోటిఫికేషన్ విడుదల చేసింది. దీంతో పోలేపల్లి, హకీంపేట్, లగచర్ల గ్రామాల్లో అసైన్డ్ భూములతో పాటు కొంత పట్టాభూములను కూడా రైతుల అంగీకారంతో ప్రభుత్వం తీసుకుంది. అందుకు సంబంధించిన పరిహారం కూడా లభించింది. కాని మండలపరిధిలోని రోటిబండతండా, పులిచెర్లకుంట తండాల్లో మాత్రం గిరిజన రైతులు అసైన్డ్, పట్టాభూములు ఇవ్వడానికి సుముఖత చూపలేదు. దీంతో కొంతకాలంగా రెవెన్యూ అధికారులు మౌనంగా ఉండిపోయారు. అయితే పులిచెర్లకుంట తండాకు చెందిన ఒక రైతు గతంలో తన భూమిని పారిశ్రామికవాడకు ఇచ్చారు. దీంతో పులిచెర్లకుంట తండాలో మిగతా రైతులు ఆలోచనలో పడ్డారు. దీంతో కొంతమంది రైతులు పదిరోజుల క్రితం జిల్లాకలెక్టర్ ప్రతీక్జైన్తో సమావేశం అయ్యారు. రైతులు తమగోడును కలెక్టర్కు వివరించారు. మా భూములను కూడా పారిశ్రామికవాడ ఏర్పాటుకు ఇవ్వడానికి మేము సిద్ధంగా ఉన్నామని రాతపూర్వకంగా రాసిచ్చారు. దీంతో గురువారం తహసీల్దార్ కిషన్, తోటి రెవెన్యూసిబ్బంది, సర్వే అధికారులు, పోలీసులతోకలిసి సర్వే నిర్వహించారు. పులిచెర్లకుంటతండా గ్రామానికిచెందిన దాదాపు 25మంది రైతులకు సంబంధించిన 130 ఎకరాల పట్టా భూములకుగాను సర్వే నిర్వహించినట్లు తహసీల్దార్ తెలిపారు. కార్యక్రమంలో ఉప తహసీల్దార్ వీరేష్బాబు, ఆర్ఐ నవీన్కుమార్, సిబ్బందిలాలప్ప, ఉషనప్ప, మారుతి, నర్సింలులతోపాటు లగచర్ల రైతులు యుగంధర్రెడ్డి, రవీందర్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**-భారీ బందోబస్తు మధ్య సర్వే...**
గతంలో రోటిబండతండాలో సర్వే నిర్వహించినప్పుడు అలాగే భూములవిషయమై మాట్లాడడానికి వెళ్లిన సందర్భంలో గొడవజరిగిన విషయం తెలిసిందే. ఇక్కడ కూడా అలాంటి వాతావరణం ఏర్పడకుండా ముందుగానే పోలీసులతో భారీ బందోబస్తు ఏర్పాటుచేశారు. కొడంగల్ సిఐ శ్రీధర్ రెడ్డి, దుద్యాల్, కొడంగల్, బొంరాస్పేట్, దౌల్తాబాద్ ఎస్సైలు యాదగిరి, సత్యనారాయణ, రవూఫ్, రవిగౌడ్లతోపాటు పోలీసు సిబ్బంది, ప్రత్యేకపోలీసులు, మహిళాపోలీసులతో కలుపుకొని దాదాపుగా 200మంది సిబ్బంది సర్వేలో పాల్గొన్నారు. ఎస్పీ నారాయణరెడ్డి, పరిగి డిఎస్పి శ్రీనివాస్లు పర్యవేక్షించారు. సర్వే జరుగుతున్న సమయంలో ఎలాంటిగొడవలు, ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి, పోలీసులకు సూచించారు.

## కోతలు షురూ అయినా.. ప్రారంభం కాని కొనుగోలు కేంద్రాలు..
**-కల్లాల్లో వడ్లు పోసి ఎదురుచూస్తున్న రైతులు**
**-కొనుగోలుకేంద్రాలను ప్రారంభించాలని రైతుల వేడుకోలు**


నాగారంలోని వరిని ఎండబెడుతున్న రైతులు

**ధారూరు, మే 1, ప్రభాతవార్త:**
ఆరుగాలం ఎండలో కష్టపడి పంట ఎండిపోకుండా కాపాడుకొని, పంటపండిస్తే, ప్రభుత్వం కొనుగోలుకేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం గ్రామగ్రామాన కొనుగోలుకేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని చెబుతున్నప్పటికీ అది సరైన సమయంలో క్షేత్రస్థాయిలో అమలు కావడంలేదు. సరైన సమయంలో పంట చేతికివచ్చాక ధాన్యాన్ని ఆరబెట్టినతర్వాత కొనుగోలుకేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో రైతులు పండించిన ధాన్యాన్ని, ప్రైవేట్ దళారులకు అమ్ముకుంటున్నారు. మండలంలో 4,600 ఎకరాల వరి సాగుచేశారు. దాదాపు అన్నిగ్రామాల్లో వరికోతలు జరుగుతున్నాయి. కొన్నిగ్రామాల్లో వరికోతలు అయిపోవడానికి వస్తున్న తరుణంలో ధాన్యం ఆరబెట్టిన రైతులు, కల్లాల వద్ద ఎక్కడ ఖాళీ జాగా దొరికితే అక్కడ వారి ధాన్యాన్ని ఆరబెట్టి ప్రభుత్వం ఏర్పాటు చేయబోయే కొనుగోలు కేంద్రాలలో వారి ధాన్యాన్నివిక్రయించడానికి రైతులు సిద్ధంగాఉన్నారు. ధాన్యాన్ని కల్లాలవద్దే ఉంచామని వర్షాలుపడితే ధాన్యం తడిసిముద్దయ్యే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని కోరుతున్నారు.

**ధాన్యంతెచ్చి 5రోజులయ్యింది: మదనపల్లి కృష్ణయ్య, రైతు**
ఐదు రోజులుగా ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవం కోసం ఎదురుచూస్తున్నాం. కొనుగోలు కేంద్రం వద్ద పోసిన వడ్లకు ఎలాంటి భద్రతలేదు. పందుల బెడద ఉంది. రోజంతా ధాన్యంరాశులకు కాపలా ఉంటున్నాము. వెంటనే అధికారులు కొనుగోలు కేంద్రం ప్రారంభించాలని కోరుతున్నాం.

**కొనుగోలుకేంద్రాన్ని వెంటనే ప్రారంభించాలి: శ్రీజంగం అంజిలయ్య, రైతు**
కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయకపోవడంతో ఇబ్బందులు పడుతున్నా ము. రోజూ సాయంత్రంకాగానే ఆకాశం మబ్బులతో కమ్ముకోవడంతో ఆందోళనకు గురవుతున్నాము. కొనుగోలుకేంద్రం ప్రారంభించడానికి ఆలస్యం ఉంటే గోనె సంచులు ఇవ్వండి అంటూ వాపోతున్నారు.

## కులగణనకు కేంద్రం ఆమోదం మా విజయమే
**-కాంగ్రెస్ ఓబిసి సెల్ చైర్మన్ జాకారం చంద్రశేఖర్**


సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

**షాద్నగర్, మే 1, ప్రభాతవార్త:**
దేశవ్యాప్తంగా కులగణనకు కేంద్రం ఆమోదం తెలపడం వచ్చే జనాభా లెక్కలతో పాటే కులగణన చేపట్టాలని నిర్ణయించడం కాంగ్రెస్ పార్టీ విజయమేనని షాద్నగర్ ఓబిసి సెల్ చైర్మన్ జాకారం చంద్రశేఖర్, బ్లాక్కాంగ్రెస్ అధ్యక్షుడు గుండ్రాతి బాలరాజ్గౌడ్లు ధీమా వ్యక్తంచేశారు. గురువారం ఎమ్మెల్యేక్యాంపు కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియాసమావేశంలో నందిగామ మండలశాఖ అధ్యక్షుడు జంగ నరసింహ్మాయాదవ్, చౌదరిగూడ మండల అధ్యక్షుడు రాజు, కొత్తూరు మండల అధ్యక్షుడు హరినాథ్రెడ్డి, మైనార్టీనేత ఇబ్రహీం, పట్టణ నాయకులు అగ్గనూరు బస్వం, యువజన కాంగ్రెస్ నాయకుడు పులిమామిడి రాజేష్గౌడ్, కాంగ్రెస్ సేవాదళ్ నాయకుడు గంగనమోని సత్తయ్య, నాయకులు సత్యనారాయణరెడ్డి, రాజేష్, గోపాల్, కృష్ణయ్య తదితరులు హాజరయ్యారు.
తెలంగాణ రాష్ట్రంలో డైనమిక్ సిఎం రేవంత్రెడ్డి దమ్మున్న లీడర్ అని జాకారం చంద్రశేఖర్, బాల్రాజ్గౌడ్లు అన్నారు. తెలంగాణలో 40 రోజులపాటు బిసి కులగణన చేపట్టి 42 శాతం బిసి రిజర్వేషన్ ప్రకటించి అసెంబ్లీలో తీర్మానం చేయడం అభినందనీయమని కొనియాడారు. అదేవిధంగా ఈ బిల్లును పార్లమెంటుకు పంపి ఢిల్లీలో పెద్దఎత్తున రిజర్వేషన్ సాధన కోసం ఆందోళన చేపట్టడంతో కేంద్రం ఒత్తిడికి గురైందని, ఈ నేపథ్యంలోనే కేంద్రం దిగివచ్చి కులగణనకు కేబినెట్ ఆమోదం తెలపడం తమ విజయమేనని పేర్కొన్నారు. మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి చేపట్టిన కులగణనపై కేంద్రమంత్రులు కిషన్రెడ్డి, బండి సంజయ్, ఎంపి ఈటెల రాజేందర్లు అనేక అవాకులుచవాకులు మాట్లాడారని విమర్శించారు. అదేవిధంగా 32శాతం ఉన్న బిసిలను 23 శాతంగా గతప్రభుత్వం చూపించిందంటూ ఎద్దేవా చేశారు.

## అనుమానాస్పద స్థితిలో కోమాలో మహిళ
**-శరీరంపై తీవ్రగాయాలు**


సంఘటన స్థలాన్ని పరిశీలిస్తున్న ఇన్స్పెక్టర్ నరసింహారావు

**కొత్తూర్, మార్చి 1, ప్రభాతవార్త:**
కొత్తూర్ మండలం ఎస్బిపల్లి గ్రామంలో కల్లు మత్తులో గాయపడ్డ మహిళ కోమాలో ఉండి ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, అరుణమ్మ అనే మహిళ మానసిక స్థితి బాగోలేదు. మహిళ అనుమానాస్పద పరిస్థితుల్లో తీవ్రంగా గాయపడిన ఘటన బుధవారం సాయంత్రం చోటుచేసుకుంది. ఎస్బిపల్లి గ్రామానికి చెందిన అరుణమ్మ (39) అనే మహిళకు గత కొంతకాలంగా మానసిక సమస్యలతోపాటు మద్యపాన అలవాటు కూడా ఉన్నట్లు కుటుంబసభ్యులు తెలిపారు. ఆమె బుధవారం సాయంత్రం కల్లుతాగి ఇంటికి తిరిగి వస్తున్న సమయంలో అనుమానాస్పదంగా తలకు బలమైన గాయం జరిగింది. ఆమెను గ్రామశివారులోని అర్జునయ్య పొలంలో రక్తపు మడుగులో పడి ఉండగా స్థానికులు గుర్తించి వెంటనే షాద్నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమె కోమాలో చికిత్స పొందుతుంది. ఈసంఘటనపై కేసు నమోదుచేసి దర్యాప్తు ప్రారంభించామని, గాయానికి కారణాలు స్పష్టంగా తెలియాల్సి ఉందని ఇన్స్పెక్టర్ నరసింహారావు అన్నారు. ఇది ప్రమాదమా? దాడా? అన్నదానిపై విచారణ కొనసాగుతున్నదని ఇన్స్పెక్టర్ నరసింహారావు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి

**కొత్తూర్, మార్చి 1, ప్రభాతవార్త:**
కొత్తూర్మున్సిపాలిటీలో రోడ్డుప్రమాదంలో ఇద్దరుయువకులు మృతిచెందారు. వేగంగా వెళ్తున్న టిప్పర్ లారీ ఇద్దరు యువకుల ప్రాణాలను బలిగొంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, బుధవారంరాత్రి సుమారు 9:15గంటల సమయంలో కొత్తూర్ టౌన్లోని వినాయక స్టీల్ కంపెనీ సమీపంలో నుంచి హెచ్బిఎల్ కంపెనీ వైపు వెళ్తున్న టిప్పర్ లారీ(నెంబర్ టిఎస్07 యుపి2789) బైక్ను ఢీకొట్టింది. ఆ బైక్(ఏపి09సి9889)పై ప్రయాణిస్తున్న ఇద్దరు యువకులు కుమార్సిన్హా, షాహానవాజ్ ఈప్రమాదంలో తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతిచెందారు. ఈవిషాదఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని కొత్తూర్ పోలీస్ ఇన్స్పెక్టర్ నరసింహారావు అన్నారు.

## విద్యుత్ ఘాతానికి ఆవు మృతి

**శంకర్పల్లి, మే 1, ప్రభాతవార్త:**
విద్యుత్ ఘాతానికి ఆవు మృతిచెందిన ఘటన షాబాద్ మండల పరిధిలోని మల్లారెడ్డిగూడలో గ్రామంలో గురువారం వెలుగు చూసింది. స్థానికుల కథనం ప్రకారం గ్రామానికిచెందిన మీసాల వెంకటయ్య పొలంలో మేత మేస్తున్న ఆవు విద్యుత్ సపోర్ట్ వైర్కు తగిలి మృత్యువాత పడిందని తెలిపారు. మృతిచెందిన ఆవువిలువ సుమారు రూ.50వేల వరకు ఉంటుందని రైతు వెంకటయ్య భోరున విలపిస్తున్నారు.

## కొడంగల్‌లో ఘనంగా మేడే



కొడంగల్‌లో మాట్లాడుతున్న సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు చంద్రయ్య

**కొడంగల్,మే 1(ప్రభాతవార్త):** మేడేను పురస్కరించుకొని గురువారం కొడంగల్‌లో సీఐటీయూ, ఏఐటీయూసీ అద్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. మున్సిపల్,అంగన్‌వాడీ,ఆశా వర్కర్స్,హాస్టల్ వర్కర్స్,ఆటో యూనియన్, మధ్యాహ్న భోజన కార్మికులతో పాటు భవన నిర్మాణ తదితర రంగాల కారి ్మకులు వేడుకల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బుస్స చంద్రయ్య మాట్లాడుతూ మే డే సందర్భంగా అమెరికాలోని చికాగో వీరుల త్యాగ ఫలితమే ప్రస్తుత 8 గంటల పని దానాలు కానీ నేడు కేంద్ర బీజేపీ ప్రభుత్వం ఎనిమిది గంటల పని స్దానంలో 12 గంటల పని దినాలు పెంచుతున్నారని విమర్శించారు.శ్రమ జీవులకు అండగా వారి కష్టానికి తగ్గఫలితం దక్కేదాక ఎర్రజెండా అండగా ఉంటుందని అన్నారు.అనంతరంపట్టణంలోర్యాలీ నిర్వహించారు.వివిధరంగాల కార్మికులు పకీరప్ప, మొగులప్ప, వెంకటలక్ష్మి,సుగుణమ్మ,మాఫీ వెంకటయ్య ,విజయ్ కుమార్,రెహానా,నవనీత,యాదమ్మ,వెంకటమ్మ,రాజు.రాములు పాల్గొన్నారు.

**ఏఐటీయూసీ అద్వర్యంలో ..**

కొడంగల్‌లో139వమేఏ కార్మికోత్సవాలను ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని పార్టీ కార్యాలయం నుంచి లాల్ దర్బార్ వరకు ర్యాలీగా వెళ్ళి అక్కడే ఏఐటీయూసీ జెండాను వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అబ్దుల్ రహీం అవిష్కరించారు.ఈ సందర్భంగా సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఎండీ.మహమూద్ మాట్లాడుతూ చికాగో నగర స్ఫూర్తితో సాధించుకున్న కార్మిక హక్కులను నేటి కేంద్ర ప్రభుత్వం హరిస్తూ 44 చట్టాలను నాలుగు కోడ్లుగా కుదించి కార్మిక వర్గానికి అన్యాయం చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు ఇందనూర్ బషీర్,శ్యాంసుందర్,మూతల రాజు,ఎండీ.ముస్తాఫా,సున్నపు వెంటప్ప, గౌరారం లక్ష్మణ్, ప్రభు,బాలప్ప తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులంతా ఏకం కావాలి : సంతోష్ యాదవ్

**అడ్డగుట్ట,మే 1 ప్రభాతవార్త:** కార్మికుల హక్కుల సాధన కోసం పార్టీలకు అతీతంగా కార్మిక సంఘాలన్నీ సంఘటింతగా ఉద్యమించాలని సీనియర్ కాంగ్రెస్ నేత చిర్రబోయిన సంతోష్ యాదవ్ పిలుపునిచ్చారు. మేడేను పురస్కరించుకొని మోండా డివిజన్ అంబేద్కర్ నగర్‌లో ఏర్పాటు చేసిన మేడే జెండాను ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ నగర్ బస్తీకి చెందిన భవన నిర్మాణ కార్మిక నాయకులు తాడూరి అంజయ్య, జె.పరశరామ్, నరి ్సంగ్, కంసాని బాబు, ఎస్.బాలనరి ్సంహ్మా, జె.శ్రీను, శివకుమార్, ఎం.ఎల్లయ్య, కేబుల్ అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన 7 వారాల జాతర

**గోపురానికి పెయింటింగ్ వేశారు.. ఆలయానికి మరిచారు**

**మనూర్, మే 1, ప్రభాతవార్త:** అరకొర వసతుల మధ్య ఆలంకరణలు చేయకుండానే మండలపరిధిలోని శ్రీనల్లపోచమ్మ 7వారాల జాతర ఉత్సవాలను గురువారం ప్రారంభించారు. ఆలయ రాజగోపురానికి పేయింటింగ్ వేసిన అధికారులు ఆలయానికి పేయింటింగ్ వేయకుండానే జాతర ఉత్సవాలు ప్రారంభించడం పట్ల భక్తులు అధికారుల తీరుపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. మంజీర నది ఒడ్డున కొలువున్న నల్లపోచమ్మ ఆలయంలో ప్రతి సంవత్సరం 7వారాల జాతర ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించేవారు. ఈసారి మాత్రం కనీసంగా ఆలయాన్ని ఆలంకరించకుండానే జారత ఉత్సవాలు ప్రారంభించడంతో భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జారత ఉత్సవాలకు ఉమ్మడి మెదక్ జిల్లాతో పాటు మండలానికి పక్కనే ఉన్న కర్ణాకట, మహారాష్ట్ర ప్రాంతాల నుంచి అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులు ఆలయ పరిసరాల్లోని గుండంలో నీరు కూడా లేకపోతే ఆలయానికి వచ్చిన భక్తులు పాదప్రక్షాళన, పుణ్యస్నానాలు చేసేదెలా అని భక్తులు ప్రశ్నిస్తున్నారు. ఆలయంలో 7 వారాల పాటు ప్రతి గురువారం జాతర ఉత్సవాలు కొనసాగుతాయి. భక్తుల మనోభావాలు దెబ్బతినకుండా ఆలయ అధికారులు తగు ఏర్పాట్లు చేయాలని భక్తులు సూచిస్తున్నారు.

## న్యాల్‌కల్‌లో జొన్నల కొనుగోలు కేంద్రం ప్రారంభం

**న్యాల్‌కల్, మే 1, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని సొసైటీ కేంద్రంలో జొన్నల కొనుగోలు కేంద్రాన్ని గురువారం సొసైటీ చైర్మన్ సిద్దలింగయ్య స్వామి ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ సిద్దలింగయ్యస్వామి మాట్లాడుతూ జొన్నలను మధ్యదళారులకు అమ్ముకుని ఆగం కాకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రానికి జొన్నలు తరలించి ఆర్థికంగా లబ్దిపొందాలని రైతులకు సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బిరేదార్ శ్రీనివాస్‌రెడ్డి, జహీరాబాద్ మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ గుండంగారి తిరుపతిరెడ్డి, డిసిసి ఉపాధ్యక్షులు కొత్తపల్లి భాస్కర్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి ఫోరం అధ్యక్షులు శాంత్‌కుమార్ పాటిల్, సొసైటీ డైరెక్టర్ గురుపత్ర, బీర్‌గొండ, రైతులు బొల్లి రమేష్, సురేష్, భద్రుస్వామి, బొల్లి శ్రీనివాస్, కార్యదర్శి బస్వరాజ్, గౌసొద్దిన్ పాల్గొన్నారు.

## కేంద్రం కుల గణన చేయడాన్ని స్వాగతిస్తున్నాం

**రామాయంపేట మున్సిపాలిటీ, మే 1, ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం వచ్చే సంవత్సరం నిర్వహించే జనగణనలో కులగణన చేస్తామని ప్రకటించడం హర్షనీయమని, దానిని మేము స్వాగతిస్తున్నామని బీసీ సంక్షేమ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు మెట్టు గంగారం అన్నారు. గురువారం నాడు రామాయంపేటలో ఆయన మాట్లాడుతూ బీసీ సంఘాలు చేసిన పోరాట ఫలితంగానే కేంద్రం ఈ నిర్ణయానికి వచ్చినట్టు ఆయన పేర్కొన్నారు. ఇచ్చిన మాట మేరకు కేంద్ర ప్రభుత్వం కుల గణన చేసి జనాభా ప్రకటించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అంతే కాకుండా కేంద్ర ప్రభుత్వం ఎప్పటి నుండి కులగణన మొదలుపెడతారో ఒక తేదీని ప్రకటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం క్రమశిక్షణ విభాగ మెదక్ జిల్లా అధ్యక్షులు పోచమ్మల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కళాశాలలో మెరుగైన విద్యాబోధన

**రామాయంపేట, మే 1, ప్రభాతవార్త :** ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మెరుగైన విద్యాబోధన అందించడం జరుగుతుందని రామాయంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన ఇంగ్లీష్, జువాలజీ అధ్యాపకులు యాదగిరి, స్వామి అన్నారు. గురువారం మండలంలోని కోనాపూర్ గ్రామంలో అడ్మిషన్ డ్రైవ్ నిర్వహించారు. పదవ తరగతి పరీక్షలలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థుల ఇండ్లలోకి వెళ్లి ప్రభుత్వ కళాశాలలో విద్యాబోధనపై వారికి అవగాహన కల్పించారు. రామాయంపేట పట్టణంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అనుభవం గల అధ్యాపకుల తెలుగు, ఇంగ్లీష్ మీడియం లో విద్యాబోధన అందించడం జరుగుతుందన్నారు. విశాలమైన తరగతి గదులతో పాటు ఇతర వసతులు ఉన్నాయని చెప్పారు. ప్రతి విద్యార్థి ప్రభుత్వ కళాశాలలో చేరాలని వారు సూచించారు. కళాశాలలో చేరిన ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. కళాశాలలో బైపిసి, ఎంపీసీ, సి ఈ సి, హెచ్ ఈ సి గ్రూపులతో పాటు ఒకేషనల్ విభాగంలో ఎలక్ట్రికల్, ఆఫీస్ అసిస్టెంట్ షిప్, అకౌంటెంట్ టాక్సేషన్ గ్రూపులు తెలుగు, ఇంగ్లీష్ మీడియంలో ఉన్నాయని విద్యార్థులకు వివరించారు. అధిక ఫీజులు చెల్లించి ప్రైవేట్ కళాశాలలో చేరి జీవితాలను నాశనం చేసుకోవద్దని ఈ సందర్భంగా వారు సూచించారు. ప్రభుత్వ కళాశాలలో చేరేందుకు విద్యార్థులు సిద్ధంగా ఉన్నట్లు ఈ సందర్భంగా లెక్చరర్లు తెలిపారు.

## లీలా గ్రూప్ ఆధర్యంలో ఆర్థిక సహాయం

**చిన్నశంకరంపేట, మే 1,ప్రభాతవార్త:** మండలపరిధి జంగరాయి గ్రామానికి చెందిన గడ్డం చింటూ ఇటీవల ఆనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకున్న లీలా గ్రూప్ చైర్మన్ డాక్టర్ మోహన్ నాయక్ గురువారం నాడు బాధిత కుటుంబానికి 5వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా గ్రామ మాజీ సర్పంచి బందెల జ్యోతి ప్రభాకర్ లీలా గ్రూప్ చైర్మన్ మోహన్ నాయక్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఆయన వెంట బందెల ప్రభాకర్, గడ్డం సురేష్, సుధాకర్, శ్రీపాల్, భాను కుమార్, గోపి, లీలా గ్రూప్ సభ్యులు సురేష్ నాయక్, బాలక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మూడుచింతలపల్లిలో ఘనంగా మేడే ఉత్సవాలు

**మండల సిపిఐ కార్యదర్శి టి.రాములుగౌడ్, మేడ్చల్ ఎఎంసి చైర్మన్ నర్సింలుయాదవ్**



జెండాను ఆవిష్కరించిన మండల సిపిఐ కార్యదర్శి టి.రాములుగౌడ్ తదితరులు



మేడే ఉత్సవాల్లో పాల్గొన్న మేడ్చల్ ఎఎంసి చైర్మన్ బి.నర్సింలుయాదవ్, మాజీ సర్పంచు జామ్ రవి, పలువురు నాయకుల దృశ్యం

**శామీర్‌పేట, మే 1, ప్రభాతవార్త :** మూడుచింతలపల్లి మండలంలో మేడే ఉత్సవాలు ఘనంగా జరిగాయి. గురువారం మూడుచింతలపల్లి మండలంలోని కేశవరం, అద్రాస్‌పల్లిగ్రామంలో మేడే సందర్భంగ సిపిఐ జెండాలను మండలసిపిఐకార్యదర్శి తప్పెట్ల రాములుగౌడ్ ఆవిష్కరించారు.కార్మికులకోసంపోరాడుతున్నది కమ్యూనిస్టులు అని, కార్మికులు, కర్షకులు అంతఐక్యంగాఉండి హక్కుల సాదనకు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు.

అద్రాస్‌పల్లి, కేశవరం గ్రామాల్లో జరిగినమేడే ఉత్సవాల్లో సిపిఐనాయకులుగ్యార చంద్రయ్య, బి.వెంకటేశయాదవ్, కె.యాదగిరి గౌడ్, పేరు శ్రీను, నాగేశ్, కురుమ బాలయ్య, కురుమ ఐలయ్య, కె.యాదగిరి, కె.కృష్ణ, తాపి మేస్త్రి నాయకులు తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా మూడుచింతలపల్లి మండలకేంద్రంలో మేడే సందర్భంగా జెండాను నాయకులు ఆవిష్కరించారు .కార్మికులకు నాయకులు మేడే శుభాకాంక్షలు తెలియ జేశారు.

మేడ్చల్ఎఎంసి చైర్మన్బ.నర్సింలుయాదవ్, మాజీ సర్పంచులు జామ్ రవి,కె.బాల్‌రాజ్. మాజీ ఉపసర్పంచు వెంకటరమణరెడ్డి, నాయకులు కె.సుదాకర్‌నాయక్,ఆంజనేయులు,నర్సింలు, పలువురు కార్మికులు, పారిశుద్యకార్మికులు, పాల్గొన్నారు.

# ఘనంగా మే డే వేడుకలు

**గుమ్మడిదల మే 1 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు బిఆర్ఎస్ నేత చిమ్ముల గోవర్ధన్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజ రయ్యారు. బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కొత్తపల్లి ప్రభాకర్‌రెడ్డి కార్మిక విభాగ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కుమార్‌గౌడ్, మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి, రమణారెడ్డి, దేవేందర్‌రెడ్డి, మంద భాస్కర్ రెడ్డి, ఆంజనేయులు, బాల్‌రెడ్డి, వెంకట్రామిరెడ్డి, సదా నందరెడ్డి, మహిపాల్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, ఆకుల సత్య నారాయణ సూర్యనారాయణ చెంద్రారెడ్డి, జైపాల్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, మల్లేష్,అయుబ్, రాజుగౌడ్, రమేష్, పలు వురు నాయకులు, కార్మిక సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**తెలంగాణ కార్మికుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో...**

**గుమ్మడిదల మే 1 ప్రభాతవార్త :** గుమ్మడిదల మున్సి పాలిటీ పరిధిలోని బొంతపల్లి పారిశ్రామిక వాడలో మే డే వేడుకలు తెలంగాణ కార్మికుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐక్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు వడ్డే ఎల్లయ్య నేతృత్వం వహిం చగా, నాయకులు, ప్రజాప్రతినిధులు పెద్దసంఖ్యలో హాజ రయ్యారు. కార్మికుల సంఘ జెండా ఆవిష్కరణతో కార్య క్రమం ప్రారంభమైంది. అనంతరం కార్మికుల హక్కుల పరిరక్షణ, సంక్షేమంపై పలువురు నేతలు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక ప్రతినిధులు ప్రసాద్, కృష్ణ, విష్ణు, దాసు, శేఖర్, కొండయ్య, మైసయ్య, స్థానిక ప్రజాప్రతినిధులు చక్రపాణి, వడ్డే గోపాల్, కమ్మర్ రాజు, సప్పటి మల్లేష్ వివిధ సంఘం నాయకులు కార్మికులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

**సదాశివపేటనలో...**

**సదాశివపేట, మే 1, ప్రభాతవార్త:** మేడే స్ఫూర్తితో కార్మికుల హక్కులను కాపాడుకుందామని సివిల్ సప్లై హమాల్ యూనియర్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కె.బాబుబియా అన్నారు. గురువారం పట్టణంలోని సివిల్ సప్లై గోదాం వద్ద మేడే సందర్భంగా జండా ఆవిష్కరించి మాట్లాడుతూ మేడే స్ఫూర్తితో హమాలీ కార్మికుల సమస్యలపై పోరాటం చేస్తామన్నారు.బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింత సాయినాథ్ మాట్లాడుతూ రైతులకు, కార్మికులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమ ఇష్టారీతిగా వ్యవహరిస్తూ కార్మిక చట్టాలను తూట్లు పొడుస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఆంజనేయులు, సంఘంనాయకులు పాషామియా, ప్రభు, హౌసత్, వెంకటేశం, ఏసురత్నం, పాండు రాచయ్య, షర్ఫుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

**20న సార్వత్రిక సమ్మెలో పాల్గొందాం**

**సదాశివపేట, మే 1, ప్రభాతవార్త:** మేడే స్ఫూర్తితో మే 20వ తారీఖున నిర్వహంచే సార్వత్రికసమ్మెలో కార్మికులు పాల్గొనాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ప్రవీణ్ కుమార్ అన్నారు.గురువారం మేడేను పురస్కరించుని ఎంఆర్ఎఫ్, పెట్ పెన్నార్, బ్లూక్రాఫ్ట్ పరిశ్రమ, మున్సిపల్ కార్యాల యం, సిపిఎం కార్యాలయాల వద్ద ఏర్పాటు చేసిన జండా లను ప్రవీణ్‌కుమార్ ఆవిష్కరించి మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్రమోదీ పాలనలో పని గంటల పెంపుతో కార్మికులు శ్రమదోపిడికి గురవుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎంఆర్ఎఫ్ యూనియన్ నాయ కులు నర్సింలు, రాజు, కృష్ణమూర్తి, రమేష్‌రెడ్డి, శ్రీనివాస్, పెన్నార్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు మల్లేశం, శ్రీనివాస్, రవి, మోహన్‌చారి, బ్లూక్రాఫ్ట్ ఆగ్రో ఎంప్లా యిస్ యూనియన్ పరిశ్రమ నాయకులు జి శ్రీనివాస్, జనార్ధన్, శేఖర్, గ్రావ పంచాయతీ యూనియన్ జిల్లా కార్యదర్శి దశరథ్, మున్సిపల్ యూనియన్ నాయకులు సిహెచ్ మహేష్, అంజయ్య, రుక్కమ్మ, మొగులమ్మ, దుర్గప్రసాద్, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

**జహీరాబాద్ మండలంలో...**

**జహీరాబాద్, మే 1, ప్రభాతవార్త:** కార్మిక దినోత్స వాన్ని(మేడే) పురస్కరించుకుని గురువారం పట్టణంతో పాటు మండలంలోని ఆయా కర్మాగారాల వద్ద కార్మికులు మేడే జండాలను ఆవిష్కరించారు. జహీరాబాద్ పట్ణణం లో బైక్ ర్యాలీ నిర్వహించారు. మేడే స్ఫూర్తితో లేబర్ కోడ్‌ల రద్దుకై ఉద్యమిద్దామని సీఐటియు జిల్లా అధ్యక్షులు బీరం మల్లేష్ పేర్కొన్నారు. కార్యక్రమంలో సీఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మహిపాల్, పరిశ్రమల కార్మికులు సీఐటియు నాయకులు కనకరారెడ్డి, సందీప్ రెడ్డి, గణేష్, నరేష్, బక్కన్న, యశోదమ్మ, చంటి, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

**ఎల్ఐసి కార్యాలయంలో...**

**జహీరాబాద్, మే 1, ప్రభాతవార్త:** మేడేను పురస్కరిం చుకుని పట్టణంలోని జీవిత భీమా సంస్థ కార్యాలయంలో ఉద్యోగులు మేడేజండాను ఆవిష్కరించి వేడుకలను ఘనం గా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మజ్జిగ కేంద్రాన్ని ప్రారంభించి చల్లని మజ్జిగను ప్రజలకు అందచేశారు. కార్యక్రమంలో ఎంప్లాయిస్ అధ్యక్షులు కామ్రేడ్ శ్రీనివాస్, సెక్రటరీ కామ్రేడ్ అశోక్, సంయుక్త కార్యదర్శి సాయిహరి, కార్యదర్శి మాణయ్య, మధుసూదన్, రాజశేఖర్, అశోక్, జమున తదితరులు పాల్గొన్నారు.

**రామాయంపేట మున్సిపల్ కార్యాలయంలో...**

**రామాయంపేట మున్సిపాలిటీ, మే 1, ప్రభాతవార్త :**

రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలో గురువారం మే డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రపంచ కార్మిక దినోత్సవం పురస్కరించుకొని మున్సిపల్ కార్యాలయం వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో మేడే వేడుకలు నిర్వహిం చారు. సీఐటీయూ జెండా ఆవిష్కరణ నిర్వహించి సంబ రాలు చేసుకున్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్య క్రమంలో సీఐటీయు నాయకురాలు బాలమణి, మున్సిపల్ కార్మికులు మైసయ్య, రాంబాబు, బాబు, సిద్దరాములు తదితరులు పాల్గొన్నారు.

**రామాయంపేటలో...**

**రామాయంపేట, మే 1, ప్రభాతవార్త :** పట్టణంలో మేడ వేడుకలను ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షుడు అయ్యవారి లక్ష్మణ్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఏఐటియూసి కార్మిక సంఘం నాయకులు జెండాను ఎగరవేసి కార్మికులకు మేడే శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో కార్మికులకు 8 గంటల పని దినాలు కల్పించాలని, 4 లేబర్ కోడ్లను రద్దు చేసి 44 కార్మిక చట్టాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐటియుసి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పార్వతి, రాష్ట్ర ఉపాధ్యక్షులు కొమ్మాట స్వామి, జిల్లా ఉపాధ్యక్షులు షేక్ ఇమామ్, డిహెచ్పిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు గౌతమ్, కార్మికులు మర్కు రాములు, భూమయ్య, నర్సింలు, ప్రభాకర్‌గౌడ్, సిద్ధ రాములు అల్లాడి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

**కొండాపూర్‌లో...**

**కొండాపూర్, మే 1,ప్రభాతవార్త:** మండలంలో గురు వారం జెండా ఎగురవేసి మేడే వేడుకలను ఘనంగా నిర్వ హించారు. కొండాపూర్‌లో సిపిఎం పార్టీ జెండా ఆవిష్క రించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి కె రాజయ్య మాట్లాడుతూ కార్మికులకు కనీస వేతనం 26 వేలు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు ప్రవీణ్, బాబురావు, నాయకులు నర్సింలు, వెంకటేశం మధుకర్ అర్జున్ సంజీవులు పాల్గొన్నారు

**మేడే స్ఫూర్తితో ఐక్యతగా పోరాటాలు చేయాలి**

**కొండాపూర్, మే 1,ప్రభాతవార్త:** సిఐటియు యూని యన్ ప్రెసిడెంట్ ఏసుమని అంగాన్‌వాడీ కేంద్రంలో జెం డాను ఆవిష్కరించి మేడే వేడుకలను ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కార్మికు లకు కనీస వేతనం 26 వేల ఇవ్వాలన్నారు. ఈ కార్య క్రమంలో సిఐటియు మండల నాయకులు బాబురావు, ఐకెపి యూనియన్ ప్రధాన కార్యదర్శి ప్రవీణ్, గ్రామ పంచాయతీ కార్మికులు యూనియన్ కార్యదర్శి వెంకన్న, అంగన్వాడి టీచర్ భ్రమరాంబ, అరుణ, మాణిక్యమ్మ, నవీన, లావణ్య, గోపికల తదితరులు పాల్గొన్నార

**సిర్గాపూర్‌లో ఘనంగా మేడే ఉత్సవాలు**

**సిర్గాపూర్, మే 1, ప్రభాతవార్త:** మేడే స్ఫూర్తితో కార్మికులంతా ఏకమై హక్కుల కోసం పోరాడాల్సిన అవసరం ఉందని సీఐటియు నాయకులు మోషప్ప, శ్రీనివాస్‌లు అన్నారు. గురువారం మండల కేంద్రమైన సిర్గాపర్‌లో మేడేను పురష్కరించుకుని సీఐటియు జండాను ఆవిష్కరించారు. కార్మిక రాజ్యం వచ్చినప్పుడే కార్మికులకు పూర్తి హక్కులు రక్షించుకోగలుగుతామని, పటిష్టంగా అమలు జరుగుతాయన్నారు.కార్యక్రమంలో సాయిలు, మల్కవ్వ, పోచన్న, కిష్టయ్య, గంగారం తదితరులు పాల్గొన్నారు.ఎ

# 20న దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలి

**నారాయణఖేడ్, మే 1 ప్రభాతవార్త :**

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక ఉద్యోగ ప్రజా వ్యతిరేకమైన విధానాలను ఐక్యంగా తిప్పికొట్టాలని,మేడే స్ఫూర్తితో హక్కుల సాధనకు కార్మికులు ఉద్యోగులు ఐక్యంగా పోరాడాలని సిఐటియు ఉమ్మడి జిల్లా అధ్యక్షులు అతిమేల మానిక్ అన్నారు.ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే సంద ర్భంగా నారాయణఖేడ్ పట్టణంలో మున్సిపల్ యూనియన్ ఆధ్వర్యంలో సిఐటియు జెండాను అతిమేల మానిక్ ఎగరవేశారు. ఆటో అడ్డాల వద్ద నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాలు మేడే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భం గా అతిమేల మాణిక్ మాట్లాడుతూ అనేక సంవ త్సరాలుగా కార్మిక వర్గం సమరశీల పోరాటాలు చేసి త్యాగాలతో సాధించుకున్న హక్కులను చట్టా లను కేంద్ర బిజెపి ప్రభుత్వం కాలరాస్తూ యాజ మాన్యాలకు తొత్తుగా వ్యవహరిస్తుందని అన్నారు. 29 కార్మిక చట్టాలను రద్దుచేసి కార్మికులకు వ్యతి రేకంగా నాలుగు లేబర్ కోడ్లుగా మార్చిందన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మికులు ఉద్యో గులు రైతులు అన్ని వర్గాల ప్రజలకు వ్యతిరేకంగా విధానాల అమలు చేస్తుందని అన్నారు ప్రజలపై భారాలు వేస్తూ కార్పొరేట్ శక్తులకు మోడీ ప్రభు త్వం ఊడిగం చేస్తుందని అన్నారు. యూనియన్ పెట్టుకునే హక్కును, సమ్మె హక్కును, 8 గంటల పని దినం రద్దుచేసి 12 గంటలకు పని దినం అమలు చేసేందుకు మోడీ ప్రభుత్వం కుట్రలు చేస్తుందని అన్నారు. కార్మిక ఉద్యోగులను బానిస లుగా మార్చే లేబర్ కోడ్లను రద్దు చేయాలని లేని పక్షంలో కేంద్రంలోని మోడీ ప్రభుత్వానికి గుణ పాఠం తప్పదని హెచ్చరించారు.. కనీస వేతనాలు 26,000 పెంచాలని ఉద్యోగ భద్రత కల్పించాలని కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ పనిచేస్తున్న కార్మికులకు పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. మేడేస్ పూర్తితో హక్కుల సాధనకు కార్మికులు ఉద్యోగులు పోరాడాలని పిలుపునిచ్చారు. సిఐటియు నారాయణ ఖేడ్ ఏరియా కార్యదర్శి ఎన్ రమేష్ మాట్లాడుతూ పోరాడితేనే సమస్యలు పరిష్కారం అవుతాయని అందుకు మున్సిపల్ కార్మికులు, అంగన్వాడి టీచర్లు ఆయాలు ఆశవర్కర్లు హాస్పిటల్ కార్మికులు, మిషన్ భగీరథ, మధ్యాహ్న భోజనం కార్మికులు ఆటో, హమాలి వంటి కార్మికులందరూ సంఘటితంగా పోరాడాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) అధ్యక్షురాలు శకుంతల సహాయ కార్యదర్శి సిద్ధమ్మ యూనియన్ నాయకులు రవి ఏసు నాగన్న గోపాల్ సాయిలు ఆటో యూనియన్ అధ్యక్షులు మాణిక్యం కార్యదర్శి శివ నాయకులు రాజు నర్సింలు శ్రీనివాస్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## డిటిసి డీఎస్పీ గా ఎస్.శ్రీనివాసులు



జిల్లా అదనపు ఎస్పీ మురళిధర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలుపుతున్న డిటిసి డీఎస్పీ శ్రీనివాసులు

**వికారాబాద్, మే 1, ప్రభాతవార్త:** డీటీసీ డీఎస్పీ గా ఎస్.శ్రీనివాసులు బదిలీ వచ్చారు. ఇందులో భాగంగా గురువారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో సైబరాబాద్ కమీషనరేట్ పరిధిలో బాలానగర్ ట్రాఫిక్ ఏఈపీ గా విధులు నిర్వర్తించారు. సాధారణ బదిలీల్లో భాగంగా వికారాబాద్ జిల్లా పోలీస్ శిక్షణ కేంద్రం డీఎస్పీగా బదిలీపై వచ్చారు. జిల్లా అదనపు ఎస్పీ పి.వి.మురళిధర్ ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## ఉచిత వేసవి శిక్షణ శిబిరం ప్రారంభం

**హత్నూర, మే 1, ప్రభాతవార్త :** వార్త కథనానికి అధికారులు స్పందించారు. గురువారం రోజున వార్త దినపత్రికలో ప్రచురితమైన కథనం " గడువు దాటుతున్న ఏర్పాటు కానీ ఉచిత వేసవి శిక్షణ శిబిరం" అనే శీర్షిక ప్రచురితమైన విషయం తెలిసిందే. వార్త కథనానికి స్పందించిన ఎంఇఒ, హత్నూర లోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఉచిత వేసవి శిఖన శిబిరాన్ని గురువారం మండల విద్యాధికారి వెంకట్ నర్సింలు గౌడ్, సి ఆర్ పిలు పద్మరావు,, స్వామి లతో కలిసి ప్రారంభించారు.

## సామాజిక సమరసత అభియాన్ శోభాయాత్ర

**న్యాల్‌కల్, మే 1, ప్రభాతవార్త:** విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సామాజిక సమరసత అభియాన్ ర్యాలీని న్యాల్‌కల్‌తోపాటు హద్నూర్ గ్రామాల్లో ఘనంగా స్వాగతం పలికారు. న్యాల్‌కల్‌లో మడివాళ మాచిదేవ్‌చౌక్ నుంచి గ్రామంలోని శ్రీరామలింగేశ్వర ఆలయం వరకు, హద్నూర్‌లో గంగ్వార్-అల్లాదుర్గం రోడ్డు నుంచి గ్రామంలోని ఆంజనేయస్వామి ఆలయ వరకు భక్తులు శోభాయాత్రగా చేరుకున్నారు. ఈ సందర్భంగా స్వామిజీలు మాట్లాడుతూ భారత దేశ సంస్కృతి సాంప్రదాయాలను, ప్రకృతిని సమరసతను కాపాడుకోవాల్సిన అవసరం ప్రతి భారతీయుడిపై ఉందన్నారు. గడప వరకే కులం, గడప దాటితే హిందువులం అన్న నిజాన్ని ప్రతి ఒక్కరు గుర్తించుకోవాలన్నారు. ఆయా కార్యక్రమాల్లో యువకులు, మహిళలు పాల్గొన్నారు.

## హక్కుల సాధనకు నిరంతరం పోరాటం

**ఏఐటియుసి నాయకులు చిరంజీవి, ఆనంద్**

**నారాయణఖేడ్, మే 1 ప్రభాతవార్త :** కార్మికుల హక్కుల సాధనకై తాము నిరంతరం పోరాటం చేస్తామని ఏఐటీయూసీ నాయకులు చిరంజీవి, ఆనంద్ అన్నారు. గురువారం మేడే సందర్భంగా ఏఐటీయూసీ ఆధ్వర్యం లో జెండాలు ఆవిష్కరించారు. ఏఐటీయూసీ నాయకులు నారాయణఖేడ్ లో ఘనంగా మేడే నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా మేడే పండుగను నిర్వహిస్తారన్నారు కార్మికులు పోరాడి సాధించుకున్న రోజు మే డే అన్నారు హక్కుల కోసం నిరంతరం పోరాటాలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్య క్రమంలో ఏఐటీయూసీ నాయకులు అశోక్ దత్తు రెడ్డి పుప్పాల అశోక్ లక్ష్మణ్ గణేష్ రవి కాశీనాథ్ నరసమ్మ ఆనంద్ రాజు నరసింహులు సురేఖ సాయమ్మ కార్మిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతో క్రమశిక్షణ మానసికోల్లాసం : తహసీల్దార్

**చిన్నశంకరంపేట, మే 1,ప్రభాతవార్త:** క్రీడలతో మానసికోల్లాసంతోపాటు క్రమశిక్షణ అలవడుతుందని తహసీల్ధార్ మన్నన్, ఎస్ఐ నారాయణగౌడ్ అన్నారు. గురువారం మండల జిల్లా యువజన క్రీడ సమాఖ్య ఆధ్వర్యంలో మే 1వ తెది నుంచి జూన్ 6వ తెది వరకు ఉచిత వేసవి శిక్షణలో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మడూర్‌లో నిర్వహిస్తున్న శిక్షణ శిభిరాన్ని తహసీల్దార్ మన్నన్, ఎస్ఐ నారాయణగౌడ్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు మానసీకంగా, శారీరకంగా ఎదగ దానికి ఎంతో దోహదపడుతాయని వారు అన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడ రాణించాలని సూచించారు. అంతర్జాతీయ స్థాయిలో క్రీడల్లో రాణించిన వారు పాఠశాల స్థాయి నుండి క్రమశిక్షణతో వచ్చినవారే నన్నారు. ఎస్ఐ మాట్లాడుతూ విద్యార్థులు సైబర్ నేరాల పట్ల అప్రమత్తం గా ఉండాలని సూచించారు. శిక్షణ శిబిరంలో 40మంది వరకు విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులురాములు,శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి ప్రతిభ, పాల్గొన్నారు.

## కార్మికులకు సన్మానం

**కొండాపూర్, మే 1,ప్రభాతవార్త:** మల్కాపూర్ గ్రామపంచాయతీ కార్మి కుల ఆత్మీయ సమ్మేళనం మేడేను పురస్కరించుకొని గురువారం మల్కా పూర్ గ్రామ మాజీ సర్పంచ్ నర్సింలు గారి కుమారుడు జోగన్నగారి ప్రవీణ్ గ్రామ పంచాయతీ సిబ్బంది, పారిశుద్ధ కార్మికులను, వీధిదీపాల నిర్వహణ, నీటి సరఫరా కార్మికులను సన్మానించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ పంచాయతీ కార్మికుల సేవలను కొనియాడి వారికి ఎల్లవేళలా తన సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శీగిగే జిల్లా అధ్యక్షులు సాబేర్ అలీ, గిశిగిసీ జిల్లా అధ్యక్షుడు సోమశేఖర్ , మత్స సహకార సంఘం జిల్లా డైరెక్టర్ శ్రీ రమేష్, గ్రామ పెద్దలు మోహన్, కలకుంట్ల అనిల్, మునగాల వీరేశం, సుదర్శన్, కాంగ్రెస్ నాయకులు అంజనేయులు, యువకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సిఎం సహాయనిధి చెక్కు అందజేత

**మర్కుక్, మే 1 (ప్రభాతవార్త):**

మండల పరిధిలోని పాములపర్తి గ్రామానికి చెందిన షేక్ షాదుల్లా ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా మంజూరైన రూ.24వేల చెక్కును గురువారం మాజీ ఎంపిపి పాండుగౌడ్ లబ్ధిదారునికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలు సిఎం సహాయనిధిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నర్సింలు, బాలయ్య, మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

## సమ్మర్ క్యాంప్‌ను సద్వినియోగం చేసుకోండి : ఎంఇవో

**పాపన్నపేట, మే 1, ప్రభాతవార్త :** ఈనెల 2వ తేదీ నుండి 16వ తేదీ వరకు నిర్వహించే సమ్మర్ క్యాంపును విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యాధికారి ప్రతాపరెడ్డి సూచించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ ఆరో తరగతి నుండి 9వ తరగతి వరకు చదివే బాల బాలికలలు ఈ క్యాంపుకు అర్హులన్నారు. ఈ క్యాంపులో డ్రాయింగ్, క్రాఫ్ట్, కరాటే, కుట్లు, అల్లకం, డ్యాన్స్, వివిధ రకాల ఆట పాటలు తదితర అంశాలపై శిక్షణ ఇవ్వనునట్లు ఆయన వెల్లడించారు. 15 రోజులపాటు కొనసాగే ఈ క్యాంప్ పాపన్నపేట ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తామన్నారు. ఈ క్యాంపుకు హాజరయ్యే విద్యార్థులకు స్నాక్స్‌తోపాటు మంచినీటి సౌక ర్యం కల్పించనునట్లు ఆయన వివరించారు. మిగతా వివరాలకు 8500 200859 నెంబర్ ను సంప్రదించాల్సిందిగా ఆయన సూచించారు. వీటిని నేర్పడానికి అర్హత గల ఇన్స్పెక్టర్లు తమను సంప్రదించాలని వీరికి ఒకరికి రూ. 3000 చొప్పున చెల్లించడం జరుగుతుందని ఆయన వివరించారు

## ముగిసిన క్రీడా పోటీలు

**రామచంద్రాపురం, మే 1, ప్రభాతవార్త:** మేడే దినోత్సవాన్ని పురష్క రించుకుని రెండు రోజుల పాటు నిర్వహించిన క్రీడా పోటీలు గురువారంతో ముగిసాయి. కమ్యూనిటీ సెంటర్‌లో నిర్వహించిన ముగింపు కార్యక్రమానికి డాక్టర్ సంధ్యకర్ ముఖ్యఅతిథిగా హాజరైన క్రీడల్లో ప్రతిభ చాటిన క్రీడాకారుల కు బహుమతులను అందచేసి అభినందించారు. డ్యాన్స్ ట్యూటర్ తులసి దేవి ఆధ్వర్యంలో బిహెచ్ఈఎల్ సిసి డ్యాన్స్ అకాడమీ ద్వార శిక్షణ అందుకున్న చిన్నారులు సాంప్రదాయ కూచిపూడి నృత్యాన్ని ప్రదర్శించారు.కార్యక్రమంలో అమిత్‌కుమార్, కె శ్రీనివాస్, డి శ్రీకాంత్, కె రవీందర్, వి రామారావు కె మయ బ్రహ్మ, శంకరయ్య, డ్యాన్స్ శిక్షకులు తులసిదేవి పాల్గొన్నారు.

## కొత్వాల్ గూడ అధ్యక్షుడిగా చేవెళ్ల గిరి



అధ్యక్షుడిని సన్మానిస్తున్న నాయకులు

**శంషాబాద్, మే1,ప్రభాతవార్త:** శంషాబాద్ పురపాలక సంఘం పరిధిలోని కోత్వాల్ గూడ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం. భీమ్రావు మాల సంఘం అధ్యక్షుడిగా చేవెళ్ల గిరిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ప్రధాన కార్యదర్శిగా: చేవెళ్ల రాకేష్,కోశాధికారిగా : పిల్లి రాహుల్ కుమార్. ఉపాధ్యక్షులుగా: పథ్యరా రాములు. సిద్ధం విజయ్. . చెరుకుల శ్రీనివాస్ జాయింట్ సెక్రెటరీ. ప్రధాన సలహాదారులుగా నిరటి నర్సింహా,చేవెళ్లరాజేష్. పత్తినర్సింగ్,పథ్యరాశ్రీనివాస్. పంబాల చంద్రయ్య. పథ్యరా శేఖర్. ఆవుల బెంజమేన్. చేవెళ్ల కృష్ణ. చేవెళ్ల రమేష్. పిల్లి ప్రేమ్‌రాజు, పథ్యరా ఎలీషా, నవీన్ కుమార్. ఆవుల కాలేబ్, పంభాల రాజు. చేరుకుల నర్సింహా. చేరుకుల.అంజయ్య ఉన్నారు.

## అన్నదాన కార్యక్రమానికి విశేష స్పందన



భక్తులకు అన్నదానం చేస్తున్న దృశ్యం

**శంషాబాద్. మే 1. ప్రభాతవార్త :** ధర్మగిరిలోని శ్రీ సాయినాథుని ఆలయంలో ప్రతిగురువారం నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తుంది. గత కొన్ని సంవత్సరాలుగా ఆలయ వ్యవస్థాపక అధ్యక్షురాలు ధరణి మాత. ధర్మకర్త శివ సాయి దత్తు ఆధ్వర్యంలో క్రమం తప్పకుండా భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ప్రతి గురువారం ఆలయానికి వచ్చే భక్తుల సంఖ్య విపరీతంగా పెరుగుతుండడంతో పాటు భోజన ప్రసాదానికి కూడ మంచి ఆదరణ లభిస్తుంది. ఆలయ పరిసర ప్రాంతాలతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుండివచ్చేభక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరిస్తున్నారు. ఈ సందర్భంగా శివసాయిదత్తు మాట్లాడుతూ అన్ని దానాలలోకి అన్నదానం ఎంతో గొప్పదని అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడానికి పలువురు దాతలు సైతం ముందుకు వస్తున్నందున నిరాటంకంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. గురువారం దేవాలయం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టడంతో పాటు రద్దీగా ఉండే ప్రదేశాలలో పేద ప్రజలకు ప్రత్యేకంగా వాహనాల్లో భోజనాన్ని తీసుకెళ్లి అందజేస్తున్నట్లు తెలిపారు.

## దేశం వ్యాప్త కులగణనకు స్వాగతం



విలేకరులతో మాట్లాడుతున్న బిసిసంఘం అధ్యక్షులు గుజ్జరి రాఘవేందర్

**తలకొండపల్లి మే1,ప్రభాతవార్త :** భారత ప్రధాని నరేంద్ర మోడీ దేశవ్యాప్తంగా కులగణన చేయడానికి క్యాబినెట్ అంగీకరించడం స్వాగతిస్తున్నామని తలకొండపల్లి మండల బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులుగుజ్జర్ రాఘవేందర్ అన్నారు. గురువారం నాడు తలకొండపల్లి మండల కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ75 సంవత్సరాల స్వాతంత్ర దినోత్సవం లో ఇలాంటి నిర్ణయం తీసుకోవడం పట్ల భారత ప్రధానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని, దేశంలో గుర్తింపు లేని కులాలు బీసీలు మాత్రమే ఉన్నారని వారందరి భవిష్యత్తు మార్పుకు పునాది పడినట్లు ఆయన అన్నారు. కేంద్ర క్యాబినెట్ 2026లో జరిగే జనగణనతో పాటు కులగణ చేపట్టేందుకు కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని కేంద్ర మంత్రిఅశ్వినివైష్ణవిసంచలనిర్ణయంతీసుకున్నట్లు చెప్పడం అభినందనీయ మని ఆయన అన్నారు. . ఈ కార్యక్రమంలో రాంపూర్ దేవాలయ కమిటీ మాజీ చైర్మన్ శ్రీశైలం యాదవ్, కుమార్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## 77 పరుగుల తేడాతో గెలుపొందిన రైజింగ్ స్టార్స్ జట్టు



దార శీనును అభినందిస్తున్న నాయకులు

**నందిగామ,మే1 ప్రభాతవార్త:** నందిగామ మండల కేంద్రంలో అంబేద్కర్ ప్రీమియర్ లీగ్ టోర్నమెంట్లో గ్రామానికి చెందిన రైజింగ్ స్టార్ జట్టులో ఆడిన దార శ్రీను కెరియర్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి సెంచరీ చేశారు. ఆది నుండి బ్యాటింగ్ విధ్వంసం సృష్టించిన ధార శీను సెంచరీ చేసి 11 స్టార్ టీం జట్టుపై 77 పరుగుల తేడాతో గెలుపొంది మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డునునందిగామట్రాక్టర్స్ యూనియన్ అసోసియేషన్ అధ్యక్షుడు చెన గళ్ళ నరసింహా చేతుల మీదుగా అందుకున్నారు. ఈ కార్యక్రమంలో కొమ్ముమెంకటయ్య, చిన్నగళ్ళ సందీప్, కోర్ణ నరసింహులు ఉన్నారు.

## టాపర్ విద్యార్థులకు సుదర్శన్‌రెడ్డి సన్మానం

**ఘట్‌కేసర్,మే1, ప్రభాతవార్త:**

చదువులో రాణించడం ద్వారానే విజయాలుసాధించవచ్చని ఘట్‌కేసర్ మాజీ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ అవుషాపూర్‌లోని ఆయన నివాసంలో గురువారం టెన్త్‌లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను శాలువాలతో సన్మానించి మిఠాయి తినిపించారు. అవుషాపూర్‌లోని మెరిట్ హైస్కూల్‌లో చదివి పదవతరగతి పరీక్ష రాసిన బాలాచారికి 585 మార్కులు రాగా డి.దీక్షితకు 577, సిహెచ్.సాత్వికకు 541 మార్కులు రావడంతో సుదర్శన్‌రెడ్డి వారిని సత్కరించి అభినందించారు.

మండలంలో అత్యధిక మార్కులు సాధించిన బాలాచారి తండ్రి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడని, పేద కుటుంబం కావడంతో వైఎస్ రెడ్డి ట్రస్టు ఆధ్వర్యంలో పూర్తిగా సహాయం అందిస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఏనుగు మచ్చేంధర్‌రెడ్డి, నాయకులు ఏనుగు సదాశివరెడ్డి,సాయిలు, వెంకటేష్, మహేష్,సంతోష్ ,పాల్గొన్నారు.

# మోడీ, సిఎం రేవంత్ చిత్రపటాలకు పాలాభిషేకం

**ఘట్‌కేసర్ రూరల్, మే 1, ప్రభాత వార్త:** కేంద్ర ప్రభుత్వం బిసి కులగణన చేపట్టడం హర్షం వ్యక్తం చేస్తూ రాష్ట్ర బీసీ సంఘం నాయకుడు కాంగ్రెస్ మాజీ పిసిసి అధికార ప్రతినిధి, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ బాలగోని వెంకటేశ్ గౌడ్ అన్నారు. పోచారం మున్సిపల్ రాజీవ్ గృహకల్ప కాలనీలో గురువారం దేశ ప్రధాని నరేంద్రమోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. తెలంగాణలో సీఎం రేవంత్‌రెడ్డి చేపట్టిన బిసి కులగణనను స్ఫూర్తిగా తీసుకుని కేంద్ర ప్రభుత్వం జనాభా లెక్కలతో పాటుగా బీసీ కులగణన చేపడుతామని ప్రకటించడం హర్షణీయమని అన్నారు. దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి దాదాపు 77 యేండ్ల తర్వాత కేంద్రంలోని ప్రభుత్వం బీసీల జనాభాను లెక్కించడం పట్ల వారికి అన్ని రంగాల్లో న్యాయం జరిగే అవకాశముందని అన్నారు.

బిసిలగణనలో మొదట రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ప్రత్యేక దన్యవాదాలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం చేపట్టిన కులగణనతో కేంద్రం సైతం దేశవ్యాప్తంగా బిసిల గణన చేపడుతామని ప్రకటించడం గొప్పవిషయమని అన్నారు. ఇకనైనా కుల గణన తేలితే బీసీలకు అన్ని రంగాల్లో ప్రధానంగా రాజకీయంగా లబ్ది చేకూరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా దేశప్రధాని, రాష్ట్ర ముఖ్యమంత్రి, కేంద్ర ప్రభుత్వ ప్రతిపక్ష పార్టీ నాయకుడు రాహుల్ గాంధీకి పాలాభిషేకం చేశారు.



సిఎం. రేవంత్,మోడీ చిత్రపటాలకు పాలాభిషేకం చేస్తున్న టిసిసిసిమాజీ అధికార ప్రతినిధి, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ బాలగోని వెంకటేశ్ గౌడ్

బీసీ సంఘం నాయకులు బి. రాజేందర్, యు. వెంకటేష్, ఎం. అర్జున్, సారగల్లరమేష్‌ముదిరాజ్, జాఫర్ హుస్సేన్, లక్ష్మీ, వనజ,స్వాతి,కవిత,స్వప్న, శ్రీధర్, అలీ,యోగేశ్, కృష్ణా నాయక్ పాల్గొన్నారు.

## టూ విల్లర్ మెకానిక్ అసోసియేషన్ ఏకగ్రీవం



అంబేద్కర్‌కు నివాళులర్పిస్తున్న మెకానిక్ అసోసియేషన్ సభ్యులు

**కేశంపేట మే1 ప్రభాతవార్త :** కేశంపేట మండల కేంద్రంలో టు వీలర్ మెకానిక్ అసోసియేషన్ అధ్యక్షుడు యాదగిరి తెలిపాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని మెకానికులకు మెలకువలు సూచనలు చేసుకుంటూ మెకానికులకు ఎలాంటిసమస్యలు వచ్చిన అండగా ఉంటానని ఆయనతోటి మెకానికులకు భరోసానిచ్చారు. మండల ఉపాధ్యక్షులు సునీల్, క్యాషియర్‌చంద్రశేఖర్,రవికుమార్‌గౌడ్,సాదక్,రమేష్‌నీల,రాజేష్ చారి, రామాచారి,రమేష్‌చారి,నరేష్,శ్రీకాంత్,బిక్షపతి,మహమ్మద్,మహేష్, శేఖర్, ఆటోమొబైల్‌వాళ్ళుపాండు,అనంత్‌రెడ్డి,ప్రవీణ్, కాజా, అజ్జూ, పాల్గొన్నారు.

# ఘనంగా కార్మిక దినోత్సవ సంబురాలు



శంషాబాద్ జెండాఆవిష్కరిస్తున్న ఏఐటియుసి నాయకులు



తలకొండ పల్లిలో వేస్ డే వేడుకలు



సిపిఐ జెండావిష్కరణలో పాల్గొన్న నాయకులు




జెండా ఆవిష్కరిస్తున్న దృశ్యం

**శంషాబాద్,మే1, ప్రభాతవార్త :** కార్మిక దినోత్సవం కార్యక్రమాన్ని శంషాబాద్ పట్టణంలో ఘనంగా నిర్వహించారు.కార్యక్రమానికి ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాష్ట్ర సమితి సభ్యులు పానుగంటి పర్వతాలు. పార్టీ మండల కార్యదర్శి భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు నర్రగిరి, యాదగిరి. ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యుడు భవన నిర్మాణ కార్మిక సంగం రాష్ట్ర కమిటీ సభ్యుడు అన్నెపు ప్రభు,. మండల అధ్యక్షుడు రాజు. మండల కార్యదర్శి నరేష్ తదితరులు పాల్గొని మే డే సందర్భంగా జెండా ఆవిష్కరించారు.

**తలకొండపల్లిలో..**

**తలకొండపల్లి మే1, ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో గురువారం నాడు మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గట్టు ఇప్పలపల్లి తలకొండపల్లి వెల్జాల్ గ్రామాల్లో హమాలి వర్కర్స్, కార్మికులతో కలిసి మేడే జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా కార్మికులందరు ఏకమై తమ హక్కుల సాధన కోసం ప్రయత్నం చేయాలన్నారు. గట్టు ఇప్పలపల్లి గ్రామంలో మే డే సందర్భంగా గ్రామపంచాయతీ కార్మికులకు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జయమ్మ వెంకటయ్య, కార్యదర్శి రాఘవేందర్, నాయకులు రాజు, చెన్నయ్య నరసింహ కొమ్ము చెన్నయ్య, వెల్జాల్ గ్రామంలో సిపిఎం తాలూకా నాయకులు కానుగుల వెంకటయ్య, మాజీ కోఆప్షన్ సభ్యులు ముజాపూర్ రహమాన్, విష్ణువర్ధన్, వెంక రెడ్డి, అజీజ్ పడకల్లో, సిపిఎం మండలకార్యదర్శి కురుమయ్య,శివగల రమేష్, పెంటయ్య ,శివశంకర్,తదితరులు ఉన్నారు.

**జిల్లెడుచౌదరిగూడలో..**

**జిల్లెడుచౌదరిగూడ, మే1,ప్రభాతవార్త:** జిల్లెడు చౌదరిగూడ మండల కేంద్రంలో గురువారం అంతర్జాతియ కార్మికదినోత్సవాన్ని ఘనంగ జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో సీపిఐ జెండావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం బికేఎంయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్దుల జంగయ్య మాట్లాడుతూ దేశంలో కార్మిక చట్టాలను బిజెపి ప్రభుత్వం సరిగ్గా అమలు చేయడం లేదని అన్నారు. కార్మికులు, కర్షకులు అనేక ఇబ్బందులు ఎదుర్కోంటున్న ప్రభుత్వాలు మాత్రం నిమ్మకునిరేత్తనట్టు వ్యవహరిస్తున్నట్లు ఆయన పెర్కోన్నారు. కార్మిక చట్టాలను ప్రభుత్వం అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సిపిఐ మండల కార్యదర్శి వెంటయ్య, కృష్ణ, షబ్బీర్, వీరేష్,రమేష్,మల్లెష్,పెంటయ్య, ఈదమ్మ, పద్మమ్ము పాల్గొన్నారు.

**కేశంపేట లో..**

**కేశంపేట మే 1 ప్రభాతవార్త :** కార్మికుల దినోత్సవ సందర్భంగా గురువారం కేశంపేట మండల కేంద్రంలో జెండా కశంపేట్ మండల కన్వీనర్ బేరి శ్రీనివాస్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 139వ మే డే ఉత్సవాల సందర్భంగా మేడే అమరుల స్ఫూర్తితో ఐక్యతతో పోరాడి ఎనిమిది గంటల పని దినాన్ని కాపాడుకోవాలని అమెరికా దేశం చికాగో నగరంలో 1886 సంవత్సరం మే 1న 10 గంటల పని కోసం కార్మికులు చేపట్టిన సమ్మె సందర్భంగా ఆనాటి పాలకులు ఆ దేశంలో చికాగో నగరంలో కార్మికులపై పోలీసులు జరిపిన కాల్పుల్లో నలుగురు కార్మికులు మరణించడం జరిగిందని. అనేక మంది కార్మికులు రక్త గాయాలతో నాటి లాటి చార్జీలో గాయపడ్డారని ఆయన అన్నారు. మరణించిన కార్మికులను స్మరిస్తూ 1989 రెండవ సమావేశంలో అంతర్జాతీయంగా కార్మిక వర్గాన్ని ఐక్యం చేసి మేడేను జరపాలని పిలుపునిచ్చారు. ఆనాటి నుండి మేడేను కార్మిక వర్గం దీక్ష దినంగా పాటిస్తూ వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిల్లి రామస్వామి,వెంకటాపురంబాలరాజ్, కొండారెడ్డిపల్లి యాదయ్య,అన్నగారి రమేష్,రాజు,నరసింహులు మధ్యాహ్నం భోజనంకార్మికులు అక్కమ్మ, సత్తెమ్మమోటే నీలమ్మ, అంగన్వాడీ, కార్యకర్తలు, ఆయాలు,కార్మికులు పాల్గొన్నారు.

**షాద్‌నగర్ లో..**

**షాద్‌నగర్, ప్రభాతవార్త, మే1 :** అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మే డేను పురస్కరించుకొని షాద్‌నగర్ కాంగ్రెస్ మహిళా నాయకులు, మాజీ కౌన్సిలర్ శ్రావణ్ మహిళా కార్మికులకు శుభాకాంక్షలు తెలియజేశారు. శ్రామిక, కర్షక, కార్మిక లోకానికి మేడే శేభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె ప్రకటనలో పేర్కొంటూ ఉత్పత్తిలో భాగమై జాతి సంపదను సృష్టిస్తున్న సబ్బండ కులాల శ్రామికుల, పరిశ్రమలు తదితర రంగాల్లో పనిచేసే కార్మికుల రెక్కల కష్టానికి వెలకట్టలేమని, వారి త్యాగం అసామాన్యమైనదని శ్రావణి అన్నారు. మేడే స్ఫూర్తితో రాష్ట్రంలోని శ్రామికుల హక్కులను కాపాడుతూ నేటి కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన చర్యలు వారి జీవన భద్రతకు భరోసాను పెంచాయన్నారు. పారిశ్రామిక అభివృద్ధిలో తెలంగాణను దేశానికే ఆదర్శంగా నిలబెడుతుందని అన్నారు. రాష్ట్రంలో నూతన పారిశ్రామిక విధానాలను అమలు చేసి ప్రపంచ పెట్టుబడులను ఆకర్షించాలని కోరారు. ప్రభుత్వం అమలు చేసిన కార్మికవర్గ అనుకూల విధానాలను మరింత బలోపేతం చేయడం ద్వారా, వారి సంక్షేమానికి చిత్తశుద్ధితో కృషి చేయడం ద్వారా మాత్రమే మేడే స్ఫూర్తికి, ప్రపంచ కార్మికలోక త్యాగాలకు మనమందించే ఘన నివాళి అని శ్రావణి అన్నారు.

**కలం కార్మికులకు కాంగ్రెస్ నేతల శుభాకాంక్షలు**

**షాద్‌నగర్, ప్రభాతవార్త, మే1 :** వెలలేనిది మీ కలం.. విలువైనది మీ అక్షర బలం.. మీ అక్షర పోరాటంతోనే కార్మికుల హక్కులు సఫలం.. నీ శ్రమకు గుర్తింపు లేకపోయినా కార్మికుల శ్రమకు గుర్తింపునిచ్చి వారికి అడుగడుగునా అండగా నిలిచిన మీకు వందనం.. అభివందనం.. అంటూ షాద్‌నగర్ కాంగ్రెస్ నాయకులు మీడియా సమావేశానికి హాజరైన పాత్రికేయులపై ప్రశంసల వర్షం కురిపించారు. గురువారం కార్మిక దినోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కలం కార్మికులకు తమ అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహ్మద్ అలీఖాన్ బాబర్ మాట్లాడుతూ కార్మికులకు నిరంతరం అండగా ఉం డి వారిని కష్టాలలో ఆదుకున్నారని అన్నారు. గిరిజన కోఆర్డినేటర్ రఘు మాట్లాడుతూ కార్మికులసమస్యలు వెలుగులోకి రావడంలో పాత్రికేయులు కీలకపాత్ర కోషించారని పేర్కొన్నారు. కాంగ్రెస్ నేత చంద్రశేఖర్ మాట్లాడుతూ కార్మిక హక్కులనుపరిరక్షించేవారికితమ హక్కులను అందేలా చేయడంలో అక్షరవీరుల పాత్ర మరువరానిదని అన్నారు. కార్మిక సంక్షేమంలో అక్షర వీరుల త్యాగాలు మరువలేనివని బాలరాజ్ గౌడ్ ఎర్కొన్నారు. మైనార్టీనేత ఇబ్రహీం, అగ్గనూరు బస్వం, పాత్రికేయులకు మేడే శుభాకాంక్షలు తెలియజేశారు.

**షాబాద్ లో మేడే సంబరాలు.**

**.షాబాద్,మే 1,ప్రభాతవార్త:** షాబాద్ మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో గురువారం మేడే సంబరాలను కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు ఘనంగాజరుపుకున్నారు. ఈసందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య మాట్లాడుతూ.. మేడే అమరవీరుల స్ఫూర్తితో కార్మికులు ప్రజలుపోరాటాలునిర్వహించితమహక్కులను సాధించు కోవాలన్నారు.

అనంతరం షాబాద్ లో పార్టీ జెండాలను ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు కే రామస్వామి ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ జాతీయ మహిళా సమాఖ్య రంగారెడ్డి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్ల మంజుల సిపిఐ మండల కార్యదర్శి అక్కడి జంగయ్య పార్టీ నాయకులు దుర్గయ్య నారాయణ రఘురాం మధు నర్సింహులు బాలరాజ్ వెంకటేష్ సురేందర్ ఆనందం పాండు రాములు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా షాబాద్ మండల పరిధిలోని మిషన్ భగీరథ అంతారంనీటిశుద్ధికేంద్రం వద్ద ఘనంగా మేడే ఉత్సవాలను సిఐటియు జిల్లా సహాయకార్యదర్శిఅల్లి దేవేందర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగాబాద్‌మండల పరిధిలోని అంతారం మిషన్ భగీరథ నీటిశుద్ధి కేంద్రం,షాబాద్‌మండల పరిధిలోని కొన్ని గ్రామాలలో మేడే సందర్భంగా సిఐటియు జెండాలను ఎగురవేశారు. మిషన్ భగీరథ కార్మికులు, గ్రామపంచాయతీ కార్మికులు, పాల్గొని జెండా ఆవిష్కరణ చేశారు.

**శంకర్‌పల్లిలో..**

**.శంకర్ పల్లి, మే 1, ప్రభాతవార్త:** శంకర్ పల్లి పట్టణ కేంద్రంలో సిఐటియు శంకర్‌పల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో మేడే సంబురాలను ఘనంగా జరపుకున్నారు. ఈ సందర్భంగా సిఐటియు జెండాను వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు మల్లేష్ ఎగరవేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అంగన్వాడీ యూనియన్ జిల్లా కమిటీ సభ్యురాలు రాధా హాజరై కార్మికుల ఉద్దేశించి మాట్లాడుతూ కార్మికులందరూ మే డే స్ఫూర్తితో వారి హక్కుల కోసం పోరాటం నిర్వహించాలని అన్నారు. ప్రపంచ కార్మికులారా ఏకంకండి పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్లు తప్ప అని కారల్‌మార్క్స్ చెప్పిన సిద్ధాంతం ప్రకారం ఎర్రజెండా సిఐటియు పనిచేస్తుందని శంకర్పల్లి పట్టణ కేంద్రంలో మున్సిపల్ కార్మికుల సమస్యలపై సిఐటియు సమరశీల పోరాటాలు నిర్వహించిందని వారి వేతనాల పెంపు కోసం అనేక పోరాటాలు సిఐటియూ ఆధ్వర్యంలో చేశామని అన్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులకు వ్యతిరేకంగా అనేక చట్టాలు తీసుకు వస్తున్నారని కేంద్ర ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్స్ తీసుకువచ్చారనిఇది కార్మికులను బానిసత్వంలోకి నెట్టేలా చేస్తుందని అన్నారొ మున్సిపల్ యూనియన్ అధ్యక్షులుబిసోల్లరమేష్,ఉపాధ్యక్షులు సత్యం మోహన్ కృష్ణ సహాయ కార్యదర్శులు శ్రీకాంత్ లక్ష్మి మ మున్సిపల్ కార్మికులు అంగన్వాడి టీచర్లు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు .

**మేడ్చల్‌లో..**

**మేడ్చల్, మే1. ప్రభాతవార్త :** మే డే ఉత్సవాలను మేడ్చల్‌లో సీపీఎం ఆధ్వర్యంలో గురువారంఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలో జెండావిష్కరించారు. సీపీఎం మండల కార్యదర్శి నరేష్, కొమురయ్య, నర్సింగ్ రావు, యాదగిరి, రాజ, విజయలక్ష్మీ, రవి, రంజిత్‌రెడ్డి, చంద్రశేఖర్, ప్రశాంత్ పాల్గొన్నారు. అదేవిదంగాసీఐటీయూ నాయకులు జెండాను ఆవిష్కరించారు. సీఐటీయునాయకులునర్సింగ్‌రావు, వెంకటేష్, రమేష్ పాల్గొన్నారు

**ఐఎన్‌టీయూసీ జెండావిష్కరణ**



మేడ్చల్‌లో జెండావిష్కరించిన సీపీఎం నాయకులు



: పాత్రికేయులకు మేడే శుభాకాంక్షలు తెలియజేస్తున్న కాంగ్రెస్ నేతలు



షాబాద్ ఘనంగా మేడే వేడుకలు



శంకర్‌పల్లిలో మేడే వేడుకలు



మేడ్చల్‌లో జెండావిష్కరించిన ఐఎన్‌టీయూసీ నాయకులు

మే డే సందర్భంగా మేడ్చల్‌లో ఐఎన్‌టీయూసీ జెండాను ఆవిష్కరించారు. పట్టణంలోని వివేకానంద విగ్రహం వద్ద నిర్వహించిన ఐఎన్‌టీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు చంద్రయ్య గౌడ్, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, మండల అధ్యక్షుడు రమణారెడ్డి, మాజీ కౌన్సిలర్లు కౌడే మహేష్, నాగరాజు, నాయకులు మల్లేష్‌గౌడ్,రాకేష్,శ్రీకాంత్ శ్రీధర్, సంతోష్ గౌడ్, నాగభూషణం, విజయ్, నర్సింగ్‌రావు,వెంకటేష్,శివకుమార్,రంజిత్‌ముదిరాజ్ పాల్గొన్నారు.

## గిరిజన గురుకుల డిగ్రీ కళాశాలలో ప్రథమ సంవత్సరం అడ్మిషన్ల ప్రారంభం

**పిన్సిపల్ డాక్టర్ నీతా పోలే**

**షాద్‌నగర్, ప్రభాతవార్త, మే01 :** షాద్‌నగర్ గిరిజన గురుకుల డిగ్రీ కళాశాలలో డిగ్రీ కళాశాలలో డిగ్రీ ప్రథమ సంవత్సరం అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ నీతా పోలే గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కళాశాలలో డిగ్రీ ప్రథమ సంవత్సరంలో ఉన్న కోర్సుల వివరావలను తెలియజేస్తూ..

ఎంపీసీ, ఎం జెడ్ సి, బీ జెడ్ సీ, ఎంపీసీఎస్, బీఏ, బీకాం కోర్సులలో ఆకస్తిగల ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పూర్తి చేసుకున్న విద్యార్థులు కళాశాలలో డిగ్రీ మొదటి సంవత్సరంలో అడ్మిషన్ పొందుటకు నేరుగా కళాశాలలో సంప్రదించాలని తెలిపారు. ఈ అవకాశాన్ని డిగ్రీ ప్రథమ సంవత్సరంలో చేరబోయే విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మిగతా వివరాలకు 9885003390, 6305051490 నెంబర్లను సంప్రదించాలని తెలిపారు.

## విద్యార్థులు తైక్వాండో మార్షల్‌ఆర్ట్స్‌లో పాల్గొనండి

**దోమ. మే1 ప్రభాతవార్త.** బాలబాలికలు,యువకులు తైక్వాండో మార్షల్‌ఆర్ట్స్‌లో పాల్గొనాలని తైక్వాండోమాస్టర్ బోయినిరాములు అన్నారు.గురువారం నాడు దోమ మండల కేంద్రములోని ప్రాథమికోన్నత పాఠశాలఆవరణలో తైక్వాండో మార్షల్‌ఆర్ట్స్‌ను ప్రారంబించారు.ఈ సందర్భముగ ఆయన మాట్లాడుతూ వేసవి సెలవుల్లో విద్యార్తులు తైక్వాండోలో పాల్గొంటే శారిరక మానసిక ఉల్లాసాన్ని పెంపోందించుకోవచ్చనితెలిపారు.

మే 1 నుండి జూన్ 30 వరకు ఒక నెల రోజుల పాటు శిక్షణ ఉంటుందని విద్యార్థులందరుఈ క్రీడలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

తైక్వాండోలో కిక్స్,పంచెస్,త్రోస్,తాక్స్ నేర్పించడము జరుగుతుందని అన్నారు.ఈ క్రీడల్లో పాల్గొనేవారు 9959804474 ఫోన్ చేయాలని తెలిపారు .

## మున్సిపల్ అభివృద్ధిలో కార్మికుల కృషి అపారమైనది
-మాజీ మున్సిపల్ చైర్మన్


మేడే వేడుకల్లో పాల్గొన్న మాజీ మున్సిపల్‌చైర్మన్ బి.కొండల్‌రెడ్డి

**ఘట్‌కేసర్ రూరల్, మే 1, ప్రభాతవార్త:**
ప్రపంచ కార్మిక దినోత్సవ వేడుకలు మున్సిపల్ పారిశుధ్య కార్మికుల మధ్యన జరుపుకోవడం సంతోషంగా ఉందని పోచారం మున్సిపల్ మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్‌రెడ్డి అన్నారు. మేడే కార్మికదినోత్సవం సందర్భంగా గురువారం మాజీ చైర్మన్ కొండల్‌రెడ్డి మున్సిపల్ కార్మికులతో కలిసి అన్నోజిగూడ ఎస్‌టీ కమ్యూనిటీ హాలు వద్ద జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం కార్మికులతో కలిసి బ్రిడ్జి వరకు ర్యాలీ నిర్వహించారు. అక్కడినుండి యాదాద్రిపార్కు వరకు ర్యాలీగా వెళ్లి జెండా ఆవిష్కరించారు. ఈసందర్భంగా కార్మికులకు మేడే శుభాకాంక్షలు తెలిపారు. మున్సిపల్ అభివృద్ధిలో కార్మికసేవలు అపారమైనవని అన్నారు. కార్మికులకు మాజీ చైర్మన్ అన్నప్రసాదాన్ని వితరణచేసి వారితోకలిసి సహపంక్తి భోజనం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వీరారెడ్డి, మాజీ వైస్ చైర్మన్ రెడ్యానాయక్, మాజీ కౌన్సిలర్లు సింగిరెడ్డి సాయిరెడ్డి, నాయకులు నల్లవెల్లి శేఖర్‌ముదిరాజ్, జితేందర్‌నాయక్, కెఎం.రెడ్డి, బోయపల్లి రాజేశ్వర్‌రెడ్డి, నల్లవెల్లి మురళీ, రాఘవేందర్‌రెడ్డి, సంతోశ్‌నాయక్, సూపర్‌వైజర్లు గాంధారి అశోక్, చంద్రమౌళి, పి.వినోద్‌రెడ్డి, మున్సిపల్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ఐఓసిఎల్ వద్ద మేడే వేడుకలు..
-కార్మికుల హక్కులపై గళమెత్తిన యూనియన్


జెండా ఆవిష్కరిస్తున్న సాయిబాబా

**కొత్తూర్, మార్చి 1, ప్రభాతవార్త:**
కొత్తూర్ మండల కేంద్రంలో గురువారం మేడే సందర్భంగా ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్(ఐఓసిఎల్) పరిశ్రమ వద్ద 55వ అంతర్జాతీయ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు బిసి సాయిబాబా జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల హక్కులను పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన రెండు లేబర్ కోడ్‌లతో కార్మిక హక్కులను కాలరాసే విధంగా చట్టాలు రూపొందించారని విమర్శించారు. ఈవిధానాలకు నిరసనగా మే 20న దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మెకు సిద్ధమవుతున్నామన్నారు. కార్మికుల కనీస వేతనం రూ.26వేలగా నిర్ణయించాలని, ప్రతి కంపెనీలో ఈఎస్ఐ, పిఎఫ్ అమలు తప్పనిసరిగా చేయాలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వా లను డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ఐఓసిఎల్ కార్మికులు శ్రీనివాస్, జానయ్య, భాస్కర్‌రెడ్డి, రవి, ప్రవీణ్, శివ, అక్బర్, బాలరాజ్, రమేష్ ఉన్నారు.

## కూలీలకు కనీస సౌకర్యాలు కల్పించాలి
-వ్యవసాయ కార్మికసంఘం జిల్లా ప్రధానకార్యదర్శి బుద్దుల జంగయ్య


లాలాపేట గ్రామంలో కార్మికుల ర్యాలీ

**కొందుర్గు, మే 1, ప్రభాతవార్త:**
జాతీయ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు కనీస సౌకర్యాలు కల్పించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్దుల జంగయ్య ప్రభుత్వాన్ని కోరారు. సీపీఐ మండల కార్యదర్శి బాగాళ్ల నరసింహ్మ ఆధ్వర్యంలో మేడే సందర్భంగా కొందుర్గు, రామచంద్రాపూర్ చౌరస్తాలలో ఏర్పాటు చేసిన ఏఐటీయూసీ జెండాలను ఆయన ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 1986లో అమెరికాలో చికాగో నగరంలో జరిగిన కార్మికుల ఉద్యమం కారణంగానే మేడేను జరుపుకుంటున్నామని గుర్తుచేశారు. ఉపాధి హామీ కూలీలకు కనీస సౌకర్యాలు కల్పించడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రతి సంవత్సరం 200రోజులు పనికల్పించి రోజుకు 700రూపాయలు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లేడ్ చౌదరిగూడ మండల కార్యదర్శి జి.వెంకటేష్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు జంగయ్య, కిష్టయ్య, యాదయ్య, గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికుల సంఘం నాయకులు వీరేశం, సి.జంగయ్య, నర్సింలు, రఫీ తదితరులు పాల్గొన్నారు.

**వృత్తిదారుల యూనియన్ ఆధ్వర్యంలో..**
ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల పరిధిలోని లాలాపేట గ్రామంలో తెలంగాణ వ్యవసాయ వృత్తిదారుల యూనియన్ ఆధ్వర్యంలో మేడే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా కార్మికులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఉమ్మడి మండలాల కన్వీనర్లు శ్రీనివాసులు, అశోక్ కుమార్‌లతో పాటు కూలీలు రత్నం, ప్రవీణ్, శివనీల, లావణ్య, నర్సమ్మ, హన్మయ్య పాల్గొన్నారు.

కార్మిక హక్కులను కాలరాస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు

## లేబర్ కోడ్స్ రద్దుకై ఉద్యమిద్దాం
-సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఎన్.రాజు



మాట్లాడుతున్న సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఎన్.రాజు

**షాద్‌నగర్, మే 1, ప్రభాతవార్త:**
చారిత్రాత్మక అంతర్జాతీయ కార్మిక పోరాట దినోత్సవం మేడేను షాద్‌నగర్ పట్టణంతోపాటు నాట్కోఫార్మాకెమికల్ డివిజన్ మేకగూడలో జెండావిష్కరణ చేసి ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఎన్.రాజు మాట్లాడుతూ అమరుల త్యాగాలతో మే దినోత్సవం 8గంటల పనిహక్కును సాధించుకోవడంతోపాటు పెట్టుబడిదారీ దోపిడీకి వ్యతిరేకంగా సాగే పోరాటంలో ప్రపంచ కార్మికవర్గాన్ని ఏకతాటిపైకి తెచ్చిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానల వల్ల ప్రైవేటీకరణ, కాంట్రాక్టీకరణ అతి తక్కువ వేతనాలతో పని చేయడం, పని భద్రత లేకపోవడం లాంటి అనేక సమస్యలతో కార్మికవర్గం నేటికీ ఇబ్బందులు పడుతుందని అన్నారు. కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఈశ్వర్‌నాయక్, యూటీఎఫ్ నాయకులు నర్సింలు, శివారెడ్డి, సత్యం, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనునాయక్, మున్సిపల్ యూనియన్ నాయకుడు రాజు, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకుడు రాములు, హమాలీ సంఘం నాయకులు శ్రీను, నాగేష్, సిఐటియు నాయకులు రాజు, పద్మారెడ్డి, స్రవంతి, రవి తదితరులు పాల్గొన్నారు.

# నీట్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు చేయాలి
-జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్


సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్

**వికారాబాద్, మే 1, ప్రభాతవార్త:**
నీట్ పరీక్షలు ఎలాంటి సంఘటనలకు తావు నీయకుండా సజావుగా జరిగేలా అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ తన ఛాంబర్‌లో నీట్-2025 పరీక్షకు సంబంధించి ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మే4న (ఆదివారం) నిర్వహించే నీట్ పరీక్షకు వికారాబాద్ మునిసిపల్ పరిధిలో 5కేంద్రాలు గుర్తించడం జరిగిందని, 1193మంది అభ్యర్థులు హాజరుకానున్నారని తెలిపారు. నీట్‌పరీక్ష మధ్యాహ్నం 2గంటలనుండి సాయంత్రం 5గంటలవరకు జరుగుతుందని తెలిపారు. పరీక్షాకేంద్రాలవద్ద పోలీసు బందోబస్తుతోపాటు 144సెక్షన్ విధించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. పరీక్షాసమయంలో నిరంతరం విద్యుత్తు ఉండేలా చూడాలని ఆయన తెలిపారు. పరీక్షా కేంద్రాల్లో సిసి కెమెరాలు అమర్చాలని తెలిపారు. అభ్యర్థులు పరీక్షాకేంద్రంలోకి అడ్మిట్ కార్డు, పాస్‌పోర్ట్ సైజ్ ఫోటో తప్పిస్తే ఎలాంటి వస్తువులు కూడా తీసుకురాకూడదని కలెక్టర్ సూచించారు. పరీక్షాకేంద్రాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని త్రాగునీరు సౌకర్యాన్ని కల్పించాలని ఆయన తెలిపారు. ప్రతి పరీక్షాకేంద్రంవద్ద మెడికల్ సిబ్బందిని నియమించి అక్కడ ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉండేవిధంగా జాగ్రత్తలు తీసుకోవాలని, నీట్ పరీక్షకు వచ్చే అభ్యర్థులకు సౌకర్యంగా ఉండేవిధంగా బస్సులు ఏర్పాటు చేయాలని ఆర్టీసీ డిపో మేనేజర్‌కు సూచించారు. నీట్‌పరీక్ష నిర్వహణకు సంబంధించి కె.సాయిలత సిటీ కోఆర్డినేటర్, కె.కుమారస్వామిని డిప్యూటీ సిటీ కోఆర్డినేటర్‌గా నియామకం చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఏదేని సమాచారం నిమిత్తం కంట్రోల్‌రూం నెంబర్ 08416-235291 ఫోన్ ద్వారా శని, ఆదివారం రోజుల్లో ఉదయం 8నుండి సాయంత్రం 6గంటల లోపు తెలుసుకోవచ్చని ఆయన తెలిపారు. ఈ సమీక్షాసమావేశంలో అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ హర్ష చౌదరి, డిఇఓ రేణుకాదేవి, ఆర్డిఓ వాసుచంద్ర, హెచ్‌సెక్షన్ సూపరింటెండెంట్ నైమత్ అలీ, డిఎస్పి శ్రీనివాస్‌రెడ్డి, సిఐ భీమ్‌కుమార్ పాల్గొన్నారు.

## దళారులను నమ్మి మోసపోవద్దు
-ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్


వడ్ల కొనుగోలుకేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి

**కేశంపేట, మే 1, ప్రభాతవార్త:**
రైతులకు అండగా ఉండే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని షాద్‌నగర్ శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్ అన్నారు. కేశంపేటమండల పరిధిలోని కొత్తపేట సహకారసంఘం కార్యాలయంలో వడ్ల కొనుగోలుకేంద్రాన్ని గురువారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అండగా ఉండి రైతులు పండించిన పంటలను గిట్టుబాటు ధరలకు కొనుగోలుచేసి రైతులు సంతోషంగా ఉండేవిధంగా చూసేందుకు ఎప్పుడూ అండగా ఉంటుందని రైతును రాజులాగా చూసే ప్రభుత్వం కాంగ్రెస్సే నని ఆయన అన్నారు. ఈకార్యక్రమంలో షాద్‌నగర్ వ్యవసాయ మార్కెట్‌కమిటీ చైర్మన్ సులోచనకృష్ణరెడ్డి, వైస్‌చైర్మన్ బాబర్ ఖాన్, కాంగ్రెస్‌పార్టీ కేశంపేటమండల అధ్యక్షుడు గూడ వీరేశం, యువజన సంఘంఅధ్యక్షుడు అనుమగళ్ల రమేష్,చేదురువల్లి భాస్కర్‌గౌడ్, జగదీష్‌గౌడ్, మాజీ ఎంపిటిసి సురేష్‌రెడ్డి, గిరిధర్, రావుల పెంటయ్యముదిరాజ్, తైత పర్వతాలు, కోరుడు రాములు, పిఎసిఎస్ డైరెక్టర్లు శంకర్, ఆంజనేయులు, సురేష్, జంగయ్య, గోపాల్ ముదిరాజ్, అనసూయ, నరసింహారెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, ఇబ్రహీం, మహేష్, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## హక్కుల కోసం ఐక్యంగా ఉద్యమించాలి
-కార్మిక సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ పినపాక ప్రభాకర్
-షాద్‌నగర్‌లో భారీ ర్యాలీ, మేడే జెండా ఆవిష్కరణ


షాద్‌నగర్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న కార్మికులు

**షాద్‌నగర్, మే 1, ప్రభాతవార్త:**
కార్మిక సంక్షేమసంఘం రాష్ట్ర కన్వీనర్ పినపాక ప్రభాకర్‌రావు ఆధ్వర్యంలో మేడేను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పట్టణంలోని టూవీలర్ అసోసియేషన్ సభ్యులు రైల్వేస్టేషన్ నుండి మెయిన్‌రోడ్డు, మహబూబ్‌నగర్ రోడ్డు, పరిగిరోడ్డు, బ్లాక్‌ఆఫీస్ వరకు భారీ ఎత్తున బైక్‌ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎంపిడివో కార్యాలయం వద్ద కార్మిక సంక్షేమసంఘం రాష్ట్ర కన్వీనర్ పినపాక ప్రభాకర్ జెండాను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంతోపాటు జిల్లాలో, రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో విస్తరిస్తున్న సంక్షేమసంఘం కార్మికుల శ్రేయస్సుకోసం నిరంతరం శ్రమిస్తుందని తెలిపారు. అనంతరం ఎంపిడివో కార్యాలయం ఆవరణలో కార్మికులకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో టూవీలర్ అసోసి యేషన్ అధ్యక్షుడు సుధాకర్‌గౌడ్, కార్యదర్శి భాస్కర్, కోశాధికారి రాజేష్, కార్యనిర్వాహక అధ్యక్షుడు కుమార్, కార్మికనేతలు రాఘవేందర్‌రెడ్డి, అశోక్ రెడ్డి, రేణు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా సెంట్రింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు నడికుడ ఆంజనేయులుయాదవ్ ఆధ్వర్యంలో పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించి మేడే జెండాను ఆవిష్కరించారు. భవననిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు కుమ్మరి యాదయ్య ఆధ్వర్యంలో ఎంపిడివో కార్యా లయం వద్ద జెండాను ఆవిష్కరించారు.

## మేడే అమరుల స్ఫూర్తితో ఐక్య పోరాటాలు చేద్దాం


యాచారం సాగర్ రహదారిపై మేడే ర్యాలీ ఉత్సవాలు

**యాచారం, మే 1, ప్రభాతవార్త:**
మేడే కార్మికుల దినోత్సవం సందర్భంగా యాచారం మండల పరిధిలోని మండల మేడిపల్లి, నందివనపర్తి, కొత్తపల్లి, చౌదర్పల్లి, గున్గల్, చింతపట్ల, చింతుల్ల, నల్లవెల్లి, మాల్, తమ్మలోనిగూడ, మిషన్ భగీరథ కేంద్రం దగ్గర, క్రీడ వ్యవసాయకేంద్రం, ఆటోట్రాన్స్‌పోర్ట్ యూనియన్, గ్రామపంచాయతీ యూనియన్, భవననిర్మాణ కార్మికసంఘం ఆధ్వర్యంలో సిపిఎంపార్టీ, సిఐటియు జెండా ఆవిష్కరించారు. అనంతరం యాచారం మండల కేంద్రంలో భారీ ప్రదర్శన నిర్వహించి సిపిఎం పార్టీ సిఐటియు జెండాలను ఆవిష్కరించి సభ నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ పగడాల యాదయ్య హాజరై జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఎంపార్టీ జిల్లాకార్యదర్శి పగడాల యాదయ్య మాట్లాడుతూ.. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మికుల హక్కులను హరిస్తూ నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకొచ్చిందని వీటిఫలితంగా 8గంటల పనిదినాన్ని 12గంటలకు మార్చారని, కనీసవేతనాలు కూడా లేకుండాచేశారని తెలిపారు. మేడే స్ఫూర్తితో కార్మికవర్గం ఐక్యంగా పోరాడి హక్కులు సాధించుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఎంపార్టీమండలకార్యదర్శి అలంపల్లి నరసింహ, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పెండల బ్రహ్మయ్య, సిఐటియు మండల కన్వీనర్ ఎస్.చందునాయక్, సిపిఎంపార్టీ మండల కార్యదర్శివర్గ సభ్యులు ఆలంపల్లి జంగయ్య, మండలకమిటీ సభ్యులు పిరియాటి వెంకటయ్య, కె.తావునాయక్, డి.పెద్దయ్య, ఎం.లాజర్, కావాలి జగన్, విప్లవకుమార్, మోనిక, యూనియన్ నాయకులు బి.కృష్ణ, అండాలు, పద్మ, యాదయ్య బుగ్గ రాములు, స్వరూప, శోభారాణి, సిపిఎం పార్టీశాఖ కార్యదర్శులు భూషణ్, యాదయ్య, శివ, జంగయ్య, శ్రీరాములు, బోడ సత్యనారి, బర్ల మల్లేష్, శ్రీశైలం, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## దేశవ్యాప్తంగా కులగణన కాంగ్రెస్ విజయమే
-కాంగ్రెస్ పార్టీ కేశంపేట మండల అధ్యక్షుడు గూడ వీరేశం


సమావేశంలో మాట్లాడుతున్న మండల అధ్యక్షుడు గూడ వీరేశం

**కేశంపేట, మే 1, ప్రభాతవార్త:**
దేశవ్యాప్తంగా జరిగే జనగణనతోపాటు కులగణన చేపడతామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించడం కాంగ్రెస్‌పార్టీ విజయమని కాంగ్రెస్‌పార్టీ కేశంపేట మండల అధ్యక్షుడు గూడ వీరేశం అన్నారు. గురువారం కేశంపేట మండల కేంద్రంలోని పార్టీకార్యాలయంలో ఆయన మాట్లాడుతూ అన్నివర్గాలకు సమ న్యాయం జరగాలన్న ఉద్దేశంతో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ బిసి కుల గణన కోసం గొంతు ఎత్తారని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాలనలో తెలంగాణ దేశానికి దిక్సూచిగా నిలిచిందని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షుడు రమేష్, భాస్కర్‌గౌడ్, మాజీ ఎంపిటిసి సురేష్‌రెడ్డి, అనసూయముదిరాజ్, సురేష్, కోదూరు రాములు, రావుల పెంటయ్యముదిరాజ్, తైద పర్వతాలు, శంకర్, చొప్పరి జంగయ్య, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులకు శ్రమదినం మేడే..
-మేడేకు చీకటి ముసురు కార్మిక హక్కులకు తూట్లు..
-హక్కుల దినం మరిచిన పరిశ్రమలు మేడే చట్టాలు తుంగలో..


మేడే రోజు పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికులు

**కొత్తూర్, మే 1, ప్రభాతవార్త:**
కార్మిక హక్కుల కోసం ప్రాణాలు పణంగా జరిగిన పోరాటాల జ్ఞాపికగా నెలకొన్న అంతర్జాతీయ కార్మికదినోత్సవం ఈ ఏడాది కొత్తూర్ పరిసర మండలాల్లో చీకటి నీడలో నడిచింది. నూతన భారత కార్మికరంగం వేగంగా కార్పొరేట్ ధోరణిలోకి మలుచుకుంటుండటంతో మేడే ఆవశ్యకతపై ప్రశ్నలు మిగిలాయి. కొత్తూర్ ఇండస్ట్రీ ఏరియాలోని మానససరోవర్ స్టీల్‌ఫ్యాక్టరీ, దేగులు తయారీ భవాన్ల కంపెనీలు, ఇవన్ని మేడే రోజున కార్మికులకు సెలవు ఇవ్వాల్సిన చట్టాలను అడ్డుపెట్టుకుని పరిశ్రమలు నడిపినట్లు తెలుస్తుందని, తాళం వేసినట్టు నటించి లోపల కార్మికులతో పనులు కొనసాగించారు. ఈసంస్థలలో పనిచేసే కార్మికులంతా పరిశ్రమ ఆవరణల్లోనే వసతి కలిగి ఉండటంతో వారు బయటకు రావాలన్నా, హక్కులపై మాట్లాడాలన్నా అవకాశం లేకుండాపోయింది. మేడే అంటే ఏమిటన్న విషయంలోనే అవగాహన లేకుండా పనిలో నిమగ్నమయ్యారు. మరోవైపు కార్మికుల తరపున నిలబడాల్సిన నేతలు జెండా కార్యక్రమాలను అలసత్వంగా ముగించారని కార్మిక సంఘాల వర్గాలు విమర్శిస్తున్నాయి. కొందరు మేడేను హక్కుల దినంగా కాక, హంగుల సంబరంగామార్చారని ఆరోపణలువినిపిస్తున్నాయి. సంబంధితశాఖలు మౌనం పాటిస్తుండటంతో కార్మికుల రక్షణ ఎవరిచేతిలోనన్న సందేహం పెరుగుతుంది. కార్మికుల హక్కులకు నిజమైన గౌరవం లభించాలంటే, కేవలం జెండాలు కాసే కార్యక్రమాలతో కాదు చట్టాల పటిష్ట అమలుతోనే సాధ్యమవుతుందని పౌరసంఘాలు పేర్కొంటున్నాయి.

## కార్మికుల పక్షాన పోరాడేది కమ్యూనిస్టులే
-మేడ్చల్ జిల్లా సిపిఐ కార్యదర్శి డిజి సాయిలుగౌడ్
-అలియాబాద్‌లోపాల్గొన్న సిఐ శ్రీనాథ్, మండలనాయకులు కె.కృష్ణారెడ్డి


జెండా ఆవిష్కరణలో పాల్గొన్న సిఐ శ్రీనాథ్, మండల నాయకులు

**శామీర్‌పేట, మే 1, ప్రభాతవార్త:**
మేడే కార్మికుల, కర్షకుల పండుగ రోజు అని, కార్మికుల పక్షాన, పేదల పక్షాన పోరాడుతున్నది కేవలం కమ్యూనిస్టులు మాత్రమేనని మేడ్చల్ జిల్లా సిపిఐ కార్యదర్శి డిజి.సాయిలుగౌడ్ అన్నారు. గురువారం శామీర్ పేట మండల కేంద్రంలోని బిఎస్ఎన్ఎల్ ఆఫీస్ వద్ద మేడే సందర్భంగా మేడ్చల్ జిల్లా సిపిఐ కార్యదర్శి డిజి సాయిలుగౌడ్ సిపిఐ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈసందర్భంగా జిల్లాసిపిఐకార్యదర్శి డిజి.సాయిలుగౌడ్ మాట్లాడుతూ కార్మికుల పక్షాన, పేదల పక్షాన, పోరాడుతున్నది కేవలం కమ్యూనిస్టులు మాత్రమేనని, కార్మికలోకం అంతా సమష్టిగా ఉండి పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. కార్మికులు, కర్షకులు, ప్రజాస్వామ్యవాదులు, విద్యార్థులు, మేధావులు హక్కుల కోసం ఏకం కావాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో ఆయనతోపాటు ఏఐకెఎస్ రాష్ట్ర కోశాధికారి డిజి నరేంద్రప్రసాద్, జిల్లా కార్యదర్శి నిమ్మల నర్సింహ్మ, పార్టీ గ్రామశాఖ కార్యదర్శి భూమయ్య, మండల సహాయ కార్యదర్శి మురళీధర్‌రాజు, స్థానికులు సుధాకర్‌రెడ్డి, పార్టీనాయకులు పాల్గొన్నారు. అదేవిధంగా శామీర్‌పేట మండలంలోని అలియాబాద్ గ్రామంలో జరిగిన మేడే ఉత్సవాల్లో మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు,అలియాబాద్ మాజీ ఉపసర్పంచ్ కె.కృష్ణారెడ్డి పాల్గొని మేడే సందర్భంగా జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల సిఐటియు నాయకులు ఎం.కిష్టప్ప, నాయకులు డి.గణేశ్, కె.గణేశ్, సిహెచ్ అంజనేయులు, ఎం.ప్రభాకర్,ఘోష, టి.రజిత,మంజుల,కె.చంద్రకళ,కె.రత్నకుమారి, లలిత,కమిత్, సిపిఎంనాయకులు వై.ఎల్లయ్య, సిహెచ్ గోపాల్, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

**మున్సిపల్ వార్డు ఆఫీస్ వద్ద..**
మేడేను పురస్కరించుకుని ఐఎఫ్‌టియు ఆధ్వర్యంలో కార్మిక నాయకులు శ్రీకాంత్ జెండాను ఆవిష్కరించారు. బొమ్మరాసిపేట్, బాబగూడ, తూంకుంట గ్రామాల్లో ఐఎఫ్‌టియు ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలను జరుపుకుని మేడే జెండాలను ఆవిష్కరించారు. దీనిలో ఐఎఫ్‌టియు రాష్ట్ర సహాయ కార్యదర్శి పి.శివబాబు, తెలంగాణ ఆదర్శ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు, పారిశుధ్య కార్మికులు, మున్సిపల్ సిబ్బంది ఎం.శ్రీకాంత్, బాలనర్సింహ్మ, పోచయ్య, ఎల్లం, స్వామి, నాగరాజు, శ్యామ్, సుగుణ, కమలమ్మ, భారతి, యాదమ్మ, పాల్గొన్నారు.

## ఘనంగా కార్మిక దినోత్సవం



ర్యాలీ నిర్వహిస్తున్న సిఐటియు నాయకులు, కార్మికులు

**ఘట్‌కేసర్, మే 1, ప్రభాతవార్త:**
ఘట్‌కేసర్‌లో గురువారం కార్మిక దినోత్సవం ఘనంగా నిర్వహించారు. సిఐటియు, ఏసిఐటియుసి నాయకులు వేర్వేరుగా మేడే కార్యక్రమాలను నిర్వహించారు. ఘట్‌కేసర్ పట్టణంలోని ప్రధాన కూడళ్లలో అరుణ పతాకాన్ని కార్మిక యూనియన్ నాయకులు ఆవిష్కరించారు. మున్సిపల్ కార్యాలయంవద్ద, వార్డు కార్యాలయాలముందు, డిసిఎండ్రైవర్లు, ఆటో డ్రైవర్లు, కార్మికులు ఎర్రజెండాలను ఎగురవేశారు. ఘట్‌కేసర్, సామాజిక ఆసుపత్రి, శివారెడ్డిగూడ, ఎన్ఎఫ్‌సీనగర్, కొండాపూర్, ఎదులాబాద్, ఘణాపూర్, పవర్‌గ్రిడ్, మర్రిపల్లిగూడ, మాదారం, అవుషాపూర్, అంకుశాపూర్ హెచ్‌పిసిఎల్‌వద్ద జెండా ఆవిష్కరించి మేడే వేడుకలు జరిపారు. ఏసిఐటియుసినాయకులు ఘట్‌కేసర్ మున్సిపల్ కార్యాలయం నుంచి ఎదులాబాద్ రోడ్డు మీదుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి బస్‌టెర్మినల్ వరకు ర్యాలీ జరిపి కార్మికుల సంక్షేమంపై నినాదాలు చేశారు. హక్కుల సాధనకు కార్మికులు సంఘటితంగా పోరాటం చేయాలని వారు పిలుపునిచ్చారు. పవర్‌గ్రిడ్, గట్టుమైసమ్మ డిసిఎం డ్రైవర్లు, మరో 11చోట్ల సిఐటియు జెండాలను ఎగురవేశారు. సిఐటియు నాయకులు, కార్మికులతో కలిసి పట్టణంలో ర్యాలీ జరిపారు. సిఐటియు జిల్లా నాయకులు చింతల యాదయ్య, మండల కార్యదర్శి ఎన్.సబిత, ఏసిఐటియుసి రాష్ట్ర నాయకులు కల్లూరి జయచంద్ర, మండల సిపిఐ కార్యద ర్శి లొట్టి ఈశ్వర్, దళిత,బహుజన పరిరక్షణకమిటీ వ్యవస్థాపకులు దాసరి యేబు, పవర్‌గ్రిడ్ యూనియన్ అధ్యక్షులు కీస రాజు, చిలుగూరి రమేశ్, చంద్రపాల్, శ్రీనివాస్‌రెడ్డి, రైల్వేఎంప్లాయిస్ యూనియన్ శ్రీనివాస్, డిసిఎం డ్రైవర్ల యూనియన్ అధ్యక్షులు శ్రీకాంత్, కార్యదర్శి కడమంచి యాదగిరి, క్యాబ్ డ్రైవర్ల యూనియన్ కార్యదర్శి సమ్మయ్య, మున్సిపల్ యూనియన్ అధ్యక్షులు గాంధారి అశోక్, కార్యదర్శి దాసు, గ్రామపంచాయతీ యూనియన్ అధ్యక్షులు చంద్రమౌళీ, కార్మికసంఘాల నాయకులు యాదగిరి, రామచంద్ర, సోమన్న, డి. యాదవ్, సువర్ణ, సంజీవ్, రాంకుమార్, పరశురాం, వివేక్, అరుణ, రాములు, ధర్మేంద్ర, ఎల ్లమ్మ, సంతోష్‌రెడ్డి, శ్రీధర్, అలివేల, అనసూర్య, చంద్రమోహన్, చింతల అనిల్, శాంతమ్మ, లత, చిలుగూరి అంజనేయులు, కుమార్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రిని కలిసిన మార్కెట్ కమిటీ చైర్మన్లు

**గజ్వేల్, మే 1 (ప్రభాతవార్త):** గజ్వేల్ నియోజకవర్గ పరిధిలోని కొండపాక, వంటిమామిడి మార్కెట్ కమిటీ చైర్మన్లుగా నూతనంగా ఎన్నికైన శ్రీనివాస్‌రెడ్డి, విజయ మోహన్‌లు గురువారం సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావును కలిశారు. ఈసందర్భంగా నూతనంగా ఎన్నికైన మార్కెట్‌కమిటీ చైర్మన్లను మంత్రి శాలువాతో సన్మానించారు. అనంతరం మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు మాట్లాడుతూ త్వరలోనే గజ్వేల్ నియోజకవర్గంలో పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సాజిద్‌బేగ్, రాజేశ్వర్‌గుప్త, సురేష్ తదితరులు ఉన్నారు.

## పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి
రాష్ట్ర ప్రజా ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ డైరెక్టర్ రవీందర్‌నాయక్

**నంగునూర్, మే 1, ప్రభాతవార్త:** ప్రభుత్వ ప్రాథమికనఆరోగ్య కేంద్రాలకు, ఆసుపత్రులకు వచ్చే పేదలకు మెరుగైన వైద్యసేవలు అందించాలని రాష్ట్ర ప్రజా ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ సంచాలకులు డాక్టర్ బి.రవీందర్‌నాయక్ అన్నారు. గురువారం మండల పరిధిలోని రాజగోపాల్‌పేట ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసుపత్రుల్లో సాధారణ ప్రసవాలసంఖ్య పెంచాలన్నారు. హైరిస్క్‌గర్భిణీలపై ప్రత్యేక శ్రద్ధవహించి మెరుగైన సదుపాయాలు ఉన్న ఆసుపత్రులకు ప్రసవానికి పంపించాలన్నారు. ఆశాకార్యకర్తలు 102వాహనాలద్వారా గర్భిణీలను ట్యాగ్ సెంటర్లకు తీసుకరావాలన్నారు. తల్లీబిడ్డల సంక్షేమకార్యక్రమాలపై అవగాహన కల్పించాలన్నారు. ప్రతి పిల్లవాడికి వ్యాధి నిరోధక టీకాలు వందశాతం సమయానికి అందేలా చూడాలన్నారు. క్షయవ్యాధి,లెప్రసీ,హైపర్‌టెన్షన్, షుగర్‌వంటి అసంక్రమిత వ్యాధులపై ప్రత్యేక దృష్టిసారించాలన్నారు. జిల్లా ఆరోగ్య కార్యకలాపాల్లో రాష్ట్రానికి ఆదర్శంగా నిలవాలంటే అన్ని ఆరోగ్యసూచికల్లో అభివృద్ధి సాధించాలన్నారు. ఆయన వెంట డిఎం అండ్ హెచ్ఓ బి.పల్వన్‌కుమార్, డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్‌ఓలు రేవతి, శ్రీనివాస్, ప్రోగ్రాం ఆఫీసర్లు అనంద్, నారాయణ్‌రావు, అరుణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.